ANDHRA JYOTI VIJAYAWADA, Regd No. B. 543

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212· 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14 సంచిక 150 | విజయవాడ, డిసెంబర్ 2 1973 ఆదివారం | 8 పేజీలు 18 పైసలు

48 సం॥ లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహాలేహ్యం (రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు)
సోలామిస్త్రీ, నపదాబిస్త్రీ, రక్తపోటు, మధుమేహవ్యాధి మొదలగు అనేక వర్గ పక్షవాతము, అన్ని విధములైన అంతర్గతములను ఓగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అద్వితీయమైనది.
220 గ్రా. డబ్బా రు. 5-50. పోస్టేజి అవసరము
పి.శి.పి.అండ్‌కో. బందరు, కృష్ణాజిల్లా
పెద్ద క్వాంటిటీలకు, వైద్యులకు ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును.

BIRTHDAY & WEDDING CAKES SPECIALISTS
KARACHI BAKERY
మొజాంజాహి మార్కెట్, సికింద్రాబాద్ ఎదురుగా, హైదరాబాద్. ఫోన్ : 43502

నూతన నాయకుని నిర్ణయాధికారం ప్రధానికి అప్పగింత

ఆసియాలో సమష్టిభద్రత

తాము ప్రతిపాదించిన పథకంలోని అంశాలపై సింగపూర్‌లో రష్యా-రాయబారి స్పష్టీకరణ

సింగపూర్, డిసెంబర్ 1— ఆసియా సమష్టి భద్రతకు రష్యా చేసిన నూతన "ఎన్నడో నిర్ణయించిన పథకం" కాదని, స్వతంత్ర దేశాలు తన నిర్ధారాన్ని అమలు జరిపితీరాలని ఆశ్రాపించే ప్రపంచ సంస్థను నెలకొల్పే ప్రతిపాదన ఏమీ ఆ పథకంలో లేదని సింగపూర్‌లో రష్యన్ రాయబారి బోరిస్ బెజ్రాక్ నిన్న అన్నారు.

విదేశీ పత్రికా విలేకరుల సంఘ సభ్యుల నుద్దేశించి ఆయన ఇక్కడ ప్రసంగిస్తూ అలా అన్నారు.

ఏదో ఒక విధానాన్ని అనుసరించినంతనే ఆసియా భద్రతకు సమష్టి చర్యలు గైకొనడం అసాధ్యమని. సమస్యలను పరిష్కరించడానికి ఏ స్వతంత్రం కృషిచేయాలి. ద్వైపాక్షిక సంబంధాలు, అభివృద్ధికి సహకారాన్ని పెంపొందించడానికి ఏ స్వతంత్రమైన కృషి, ఇతోధికమైన చర్యలు అవసరమని అన్నారు.

ఆసియాలో మావో సిద్ధాంత ప్రాతిపదికపై పెత్తందారు కావడానికి ఎట్టిలో ఆసక్తి లేదని ప్రదేశీకరించే నిమిత్తం తాము సూచించిన సమిష్టి భద్రతాపథకంలో చేరవలసిందిగా చైనాను బెజ్రాక్‌నికోవ్ సవాలు చేశారు.

ఆసియా సమిష్టి భద్రతాభట్టం పథకం అమలు జరిగి తీరాలని తాము కాంక్షిస్తున్న, దృష్ట్యా హిందూమహా సముద్రంలో స్థావరాలకై తాము ప్రయత్నించడం లేదని స్పష్టంచేశారు.

రష్యా అభిప్రాయాలను పట్టు దేశాలు అపార్థం చేసుకున్నాయని. భద్రతాపథకం పేరుతో ఆసియా దేశాలను తాము చుట్టుముట్టగలమని చైనా తప్పుగా ఆరోపిస్తున్నదని కూడా విమర్శించారు.

ఇండో సోవియట్ సంధిపట్ల చైనా పత్రిక హర్షం

ఇండియా రష్యాల మధ్య ఆర్థిక, శాస్త్రీయ సహకారం కోసం జరుగుతున్న సంధిపట్ల పలుమార్లు గల చైనా దిన పత్రిక "నాన్యాంగ్ సియాంగ్ పావ్" నిన్న హర్షం ప్రకటించింది.

సహచరులతో బ్రెజ్నెవ్ భేటి

మాస్కో, డిసెంబరు 1— సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ ఇండియాలో అధికార పర్యటన ముగించి ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే నిన్న పోలిట్ బ్యూరో సభ్యులతో సంప్రతింపులు ప్రారంభించారు.

సోవియెట్ టెలివిజన్ వ్యాఖ్య

భారత, రష్యాల మధ్య సంబంధాలు పటిష్టం కావడానికి, ప్రపంచ ప్రజలమధ్య శాంతి, మైత్రి విలసిల్లే జేయడానికి రష్యా తలపెట్టిన కార్యక్రమం పరిపూర్తి అయినట్లుగా ఇండియాలో బ్రెజ్నెవ్ పర్యటన గురించి సోవియెట్ టెలివిజన్ నిన్న వ్యాఖ్యానించింది.

ఫ్రెంచి నౌకా దళాధిపతి కరాచీ ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— పాకిస్తాన్‌లో ఆదుకొనేందుకు సహృద్భావ పర్యటన చేసేందుకు ఫ్రెంచి నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ టౌల్ నేడు కరాచి వచ్చినట్టు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం

శ్రీమతి గాంధి నిర్ణయం పార్టీదిగానే శిరసావహించగలమని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 1—

రాష్ట్ర ప్రజల సంక్షేమం, పార్టీ సమైక్యత ప్రయోజనాల దృష్ట్యా నూతన నాయకుని నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేసింది.

ఈమేరకు నేటి సమావేశంలో ఒక తీర్మానంచేస్తూ ప్రధాని నిర్ణయించే నాయకుని ఈ సమావేశంలో ఎన్నుకున్నట్టుగానే పరిగణింపవచ్చునని పేర్కొన్నారు.

సమావేశానికి హాజరైన 280 మంది లెజిస్లేటర్లు ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. - ఉదయ సభలలోని 280 మంది కాంగ్రెస్ సభ్యులలోను నేటి సమావేశానికి ఒక్కరు మాత్రం హాజరు కాలేదు.

తీర్మానాన్ని ఎదవి విరమణ చేస్తున్న నాయకుడు శ్రీ పీవీ. నరసింహారావు ప్రతిపాదించగా. హోంశాఖ ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి బలపరిచారు.

వదవీ విరమణ చేస్తున్న పార్టీ నాయకులు శ్రీ పీవీ. నరసింహారావు రాష్ట్రానికి, పార్టీకి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ మరొక తీర్మానం చేశారు.

శ్రీ నరసింహారావుకు ప్రగతిశీల విధానాల పట్ల గల కట్టుబాటులేని నిబద్ధత, రాష్ట్ర సమైక్యత పరిరక్షణ కోసం ఏ కార్యక్రమ తంతో అయన ప్రదర్శించిన దీక్షను తీర్మానంలో ప్రశంసించారు.

పట్టాభి పథకం రూపొందించడంలో శ్రీ పీవీ. నిర్వహించిన ప్రముఖ పాత్రను పార్టీ గుర్తించిందని తీర్మానంలో పేర్కొన్నారు.

అయన విలువైన సలహాలు పార్టీకి ఇకముందు కూడా లభిస్తూ వుండగలవన్న విశ్వాసాన్ని వెల్లడించారు.

నేటి సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ అధ్యక్షత వహించారు.

సమావేశానికి ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖరం. కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కొండపల్లి ఎమ్.పి. లు కూడా హాజరయారు

"అధిష్ఠానవర్గం ఏ అభ్యర్థిపట్ల సుముఖంగా లేదు"

కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శర్మ తమ అధ్యక్షోపన్యాసంలో అధిష్ఠానవర్గం ఏ అభ్యర్థి పట్ల సుముఖత చూపడంలేదని లెజిస్లేటర్ల అభీష్టానికి వ్యతిరేకంగా ఎవరి నయినా నాయకునిగా నిర్ణయించే సంకల్పం లేదని స్పష్టంచేశారు.

ఈ విషయంలో అధిష్ఠానవర్గం ఎన్నికైన ప్రజాప్రతినిధుల మనసులకు అనుగుణంగానే వ్యవహరిస్తుందని అయన హామీ నిచ్చారు.

రాష్ట్రం, ప్రజల విస్తృత ప్రయోజనాలను మనసులో పుంయుకుని వ్యవహరించాలని అయన కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు ముఖ్యంకాదని అయన అన్నారు.

ఏకసారి దృఢమైన నిర్ణయం గైకొంటే

(మిగతా 2వ పేజీలో)

లోకంతీరు

"అబ్బ ఏం చలి! రేపటి తేదీ ఈ రోజుల్లో ఇంత చలి లేదోయ్!"

"అవును మరి. అప్పుడు మనం మంచి వేడి మీద వున్నాం గదా?"

గ్వాలియర్‌లో స్టేట్ బ్యాంకి భవనానికి నిప్పు

సమ్మెచేస్తున్న విద్యార్థుల చర్య

భోపాల్, డిసెంబర్ 1— సమ్మెచేస్తున్న సెకండరీ స్కూల్ విద్యార్థులు గ్వాలియర్ పట్టణంలోని స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా భవనానికి నిప్పు పెట్టినట్టు ఇక్కడ తమ అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

నిప్పు అర్పడానికి ముందే భవనంలోని పెక్కు కిటికీలు కాలిపోయాయి.

ఉదయం కర్ఫ్యూ ఎత్తివేసిన వెంటనే విద్యార్థులు గుంపులు గుంపులుగా వెళ్ళి, పెక్కు మార్కెట్ ప్రాంతాలపై రాళ్ళు విసిరారని తెలుస్తున్నది.

నేడు నగరంలోని మొత్తం దుకాణాలు మూసివేశారు. సిటీ బస్సులు నడవలేదు.

నేటి మంచి డిసెంబరు 13 వరకు 144 వ సెక్షన్ విధించినట్టు అధికారులు తెలిపారు

అయిదవ ప్రణాళికకు చెకోస్లావాక్ సహాయం

ఒప్పందంపై త్వరలో ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— అయిదవ సంవత్సర ప్రణాళికకు సహాయం చేసే అరక ఒప్పందంపై ఇండియా, చెకోస్లావాకియాలు త్వరలో సంతకాలు చేస్తాయి.

రసాయనాలు, లోహ పరిశ్రమ రంగాలలో పెద్దఎత్తున సహకరించడమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అవసరమైన అధునాతన పరికరాలలో 60నుంచి 70 శాతం వరకు చెకోస్లావాకియా భారత దేశానికి సప్లయి చేస్తుంది.

చెకోస్లావాకియా రాయబారి జెనెక్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఆఒప్పందంపైసంతకాలు, చెకోస్లావాకియా కమ్యూనిస్టుపార్టీ అధినేత గుస్టావ్ హుసాక్ భారతదేశంలో వచ్చే మూడవ తేదీనుంచి వారం రోజులవాటు సందర్శించడానికి వచ్చినప్పుడు జరుగుతుందనీ అయనచెప్పారు.

ఉభయ దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలు మరింత పటిష్టం చేయడానికి డాక్టర్ హుసాక్ వస్తున్నట్టు శ్రీ జెనెక్ చెప్పారు.

ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై ఉభయ దేశాల అభిప్రాయాలు పన్నిహితంగా వున్నాయని అయన తెలియజేశారు.

గత 25 సంవత్సరాలలో ఉభయ దేశాల మధ్య వాణిజ్యం సుమారు 20 రెట్లు పెరిగింది.

ప్రధాని శ్రీమతి గాంధి ఆహ్వానంపై శ్రీ హుసాక్ భారతదేశ సందర్శనకు వస్తున్నారు. శ్రీ హుసాక్ భారతదేశానికి రావడం ఇదే మొదటి పర్యాయం. అయన వెంట ఉపప్రధాని, విదేశాంగ మంత్రులు కూడా వస్తున్నారు.

25 లక్షల విలువైన బంగారం పట్టివేత

మద్రాసులో సెంట్రల్ ఎక్సైజు అధికారుల చర్య

మద్రాసు, డిసెంబరు 1— సెంట్రల్ ఎక్సైజు అధికారులు నిన్న రాత్రి స్థానిక ఇందిరానగరంలోని ఒక ఇంటిపై దాడి జరిపి 25 లక్షల రూపాయల విలువైన అక్రమ మైన తులాల కొంగబంగారం పట్టుకున్నారు. ఇటీవల సంవత్సరాలలో పెద్ద మొత్తం బంగారం పట్టుకొన్న సంఘటనలో ఇది పెద్దది.

దాడిని నిర్వహించిన సెంట్రల్ ఎక్సైజు కలెక్టరు శ్రీ సి. చిదంబరం నేడు పత్రికా వారితో మాట్లాడుతూ, ఇతడికి బంధువులు బంగారాన్ని పంపు. ఇంటి అవరణలో పాతిపెట్టినట్టు చెప్పారు.

అలహాబాద్ బంద్

అలహాబాద్, డిసెంబర్ 1— కొన్ని రోజుల క్రితం పోలీసులు తమపై అక్రమంగా బలప్రయోగం చేసినందుకు నిరసనగా "అలహాబాద్ బంద్"కు పిలుపునిచ్చారు విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని అనుసరించి నేడు నగరంలో అన్ని ప్రధానమైన మార్కెట్లు మూసివేశారు.

నగరంలోని వివిధ ప్రదేశాలలో గుమిగూడిన విద్యార్థి సమూహాలను పోలీసులు తరిమి, చెదరకొట్టారు.

పార్టీలోని వివిధ వర్గాల నాయకులతో, లెజిస్లేటర్లతో కేంద్ర ప్రతినిధుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 1—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్య గురించి కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ, కాంగ్రెసు కార్యదర్శిని శ్రీమతి మరకతం చంద్రశేఖర్ నేటి ఉదయం ఇక్కడ పార్టీలోని వివిధ వర్గాల నాయకులతో చర్చలు రౌనసాగించారు

మాజీమంత్రి శ్రీ మూరల రామచంద్రారెడ్డి నేడు కేంద్ర నాయకులను కలుసుకున్న వారిలో మొదటివారు. అయన తర్వాత మాజీమంత్రి శ్రీ జలగంవెంగళరావు కూడా వారితో చర్చలు జరిపారు. ఈ ఇద్దరు మాజీ మంత్రులు పార్టీ నాయకత్వాన్ని, ఆశిస్తున్నవారే.

వివిధ జిల్లాలు రాష్ట్ర కాంగ్రెసు నాయకులు అధిష్ఠానవర్గం ప్రతినిధులతో సమావేశం జరిపారు. హోంశాఖ ప్రత్యేక సహాయ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి కూడా వున్నారు.

కేంద్ర నాయకులతో శ్రీ పీ. వీ. నరసింహారావు భేటి

మంత్రి పదవులకు రాజీనామా చేసిన శ్రీ పీ. వీ. నరసింహారావు నేడు కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ, కాంగ్రెసు కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ తదితర నాయకులను కలుసుకున్నారు.

తెలంగాణా నుంచి ఎం. ఎల్. సి. లుగా పనిచేస్తున్న కొందరు లెజిస్లేటర్లు కేంద్ర నాయకులను కలుసుకున్నారు. కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ, హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ తదితరులతో తాము ముఖ్యంగా రాష్ట్ర పరిస్థితి, తమ సమస్యలు చర్చించారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన శ్రీ పీ. వీ. నరసింహారావు, శ్రీ జలగంవెంగళరావు కూడా కేంద్ర నాయకులతో చర్చించారు. అయన తర్వాత మాజీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి కూడా వారితో చర్చలు జరిపారు. ఈ ఇద్దరు మాజీ మంత్రులు పార్టీ నాయకత్వాన్ని ఆశిస్తున్నవారే.

115 మంది కాంగ్రెసు లెజిస్లేటర్ల విజ్ఞప్తి

తెలంగాణా, ఆంధ్రప్రాంతాలకు చెందిన 115 మంది లెజిస్లేటర్లు కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శర్మకు విడివిడిగా అందజేసిన విజ్ఞప్తులలో ఈ విషయం పేర్కొన్నారు.

హైదరాబాద్ నుంచి యు. ఎస్. ఎ. కు వచ్చిన ఇలా చెప్పుకున్నారు:—

(మిగతా 11వ పేజీలో)

4వ పేజీలో ఆంధ్ర బి. ఏ. రెండవ సంవత్సరం ఫలితాలు

ఇజ్రాయెల్ మాజీ ప్రధాన మంత్రి మృతి

టెల్‌అవీవ్, డిసెంబర్ 1—ఇజ్రాయెల్ మాజీ ప్రధాన మంత్రి లేవీ ఎష్కోల్—గురువారం నేడు మరణించినట్టు ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

ఆంధ్ర యూనివర్సిటీ పరీక్షలు

హైదరాబాద్, డిసెంబరు 1— బి. ఏ. బి. ఎస్‌సి., బి. కాం., మెట్రిక్యులేషన్, ఎం. యు. పి. పరీక్షలు 1974 జనవరి నెలలో గవర్నమెంటు జనరల్ అండ్ ఆంధ్ర యూనివర్సిటీ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

శ్రీ పి. వి., శ్రీ కాసు వర్గాల దోరణిపట్ల నిరసన

హైదరాబాద్, డిసెంబరు 1— రాష్ట్ర పరిస్థితి కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి శ్రీ వెంగళరావు అధ్యక్షత్వాన్ని వ్యతిరేకించడానికి ఇవ్వని మాజీ ముఖ్యమంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పీ. వి. నరసింహారావుల అనుచరులు ఆదివారం పట్టణంలో సమావేశాలు ఏర్పాటు చేసి ఆంధ్ర లెజిస్లేటర్ల తీరు పట్ల తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

ఇట్టి కొరత, కాంగ్రెసులో తిరిగి ప్రాణమను పెట్టడానికి దోహదపడుతుందని వారిలో కొందరు అన్నారు.

కొందరు మాజీ మంత్రులతో సహా ఆంధ్రప్రాంతం నుంచి ఎన్నికైన లెజిస్లేటర్లు సమర్పించిన విజ్ఞప్తి నేడు కాంగ్రెసు అధ్యక్షులకు సమర్పించారు.

కాంగ్రెసు అధ్యక్షులకు వారు సమర్పించిన ఒక ప్రత్యేక పత్రంలో శ్రీ వెంగళరావు పట్ల వ్యతిరేకతను ప్రకటించిన సందర్భాలను ఉదాహరణలుగా పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రధానంగా శ్రీ వెంగళరావు మాజీ మంత్రి మరియు పార్టీ నాయకత్వానికి తగిన వ్యక్తి కాదని, అయినను అర్హుడైన వ్యక్తిని పార్టీ పగ్గాలు వహించడానికి అనుమతించాలని వారు పేర్కొన్నారు.

ఈ విషయంలో సంప్రదింపులకై ఏర్పాటు చేసిన కమిటీతోనే తమ తరఫున సంప్రదించిన అధికారంతో వ్యవహరించాలని శ్రీ నరసింహారావు అనుచరులు పేర్కొన్నారు. వారు శ్రీ జె. వెంగళరావు అధ్యక్షత్వం పట్ల గిట్టని ప్రతిపక్షాలన్నిటి పక్షం కూడా వారు తమ నాయకులైన శ్రీ పీ. వి. నరసింహారావు వర్గ నాయకత్వానికి తగిన బాటి చేయడానికి అనుమతించాలని వారు కేంద్ర నాయకులను కోరారు.

ఈ విషయంలో సంప్రదింపులకై ఏర్పాటు చేసిన కమిటీతోనే తమ తరఫున సంప్రదించిన అధికారంతో వ్యవహరించాలని శ్రీ నరసింహారావు అనుచరులు పేర్కొన్నారు.

ఈ రాయబారం జరపడానికి సమ్మతించినప్పుడు కేంద్ర నాయకులు కడిగా ఒక సమావేశం సమర్పించారు.

వర్గ నాయకత్వానికి శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడంలో లెజిస్లేటర్లు పాటించిన ప్రజాస్వామ్య పద్ధతులను ఆంధ్ర లెజిస్లేటర్ల తీరు పట్ల తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

ఇట్టి కొరత, కాంగ్రెసులో తిరిగి ప్రాణమను పెట్టడానికి దోహదపడుతుందని వారిలో కొందరు అన్నారు. వారు హైదరాబాద్ నుంచి వెళ్ళి పోయారు.

ఆంధ్రప్రాంతం నుంచి ఎన్నికైన లెజిస్లేటర్లు కేంద్ర నాయకులను కలుసుకున్నారు. వారిలో మొదటివారు. అయన తర్వాత మాజీ మంత్రి శ్రీ జలగంవెంగళరావు కూడా వారితో చర్చలు జరిపారు. ఈ ఇద్దరు మాజీ మంత్రులు పార్టీ నాయకత్వాన్ని ఆశిస్తున్నవారే.

ఈ విషయంలో సంప్రదింపులకై ఏర్పాటు చేసిన కమిటీతోనే తమ తరఫున సంప్రదించిన అధికారంతో వ్యవహరించాలని శ్రీ నరసింహారావు అనుచరులు పేర్కొన్నారు.

ఈ రాయబారం జరపడానికి సమ్మతించినప్పుడు కేంద్ర నాయకులు కడిగా ఒక సమావేశం సమర్పించారు.

వర్గ నాయకత్వానికి శ్రీ వెంగళరావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడానికి ఇవ్వని మాజీ ముఖ్యమంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ పీ. వి. నరసింహారావుల అనుచరులు ఆదివారం పట్టణంలో సమావేశాలు ఏర్పాటు చేసి ఆంధ్ర లెజిస్లేటర్ల తీరు పట్ల తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

ఇట్టి కొరత, కాంగ్రెసులో తిరిగి ప్రాణమను పెట్టడానికి దోహదపడుతుందని వారిలో కొందరు అన్నారు.

కొందరు మాజీ మంత్రులతో సహా ఆంధ్రప్రాంతం నుంచి ఎన్నికైన లెజిస్లేటర్లు సమర్పించిన విజ్ఞప్తి నేడు కాంగ్రెసు అధ్యక్షులకు సమర్పించారు.

కాంగ్రెసు అధ్యక్షులకు వారు సమర్పించిన ఒక ప్రత్యేక పత్రంలో శ్రీ వెంగళరావు పట్ల వ్యతిరేకతను ప్రకటించిన సందర్భాలను ఉదాహరణలుగా పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రధానంగా శ్రీ వెంగళరావు మాజీ మంత్రి మరియు పార్టీ నాయకత్వానికి తగిన వ్యక్తి కాదని, అయినను అర్హుడైన వ్యక్తిని పార్టీ పగ్గాలు వహించడానికి అనుమతించాలని.

అదే

1973 డిసెంబర్ 2 ఆదివారం	1973 డిసెంబర్ 3 సోమవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మార్గశిర శు॥ పంచమి: మ॥ 1-18 ధనిష్ఠ: ఉ॥ 6-27 పర్యంతం: మ॥ 2-08 నుంచి 3-50 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మార్గశిర శు॥ అష్టమి: మ॥ 2-16 శతభిషం: ఉ॥ 8-04 పర్యంతం: మ॥ 2-46 నుంచి 4-26 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

నాగ భూమి

ఈశాన్య భారతదేశంలో నాగాల్యాండ్ ఒక ప్రత్యేక రాష్ట్రంగా అవతరించి నేటికి ఒక దశాబ్దం గడిచింది. అది ఇప్పుడు దశమ వార్షికోత్సవాన్ని సమాధికోత్సాహంతో జరుపుకొంటున్నది.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత, ముఖ్యంగా 1950–1960 మధ్యకాలంలో నాగ ప్రాంతం ఒక పెద్ద సమస్యగా పరిణమించింది. తమది ప్రత్యేక జాతిఅని, తమకు స్వాతంత్ర్య మిచ్చివేయాలని ఆ ప్రాంతం ప్రజలలో కొందరు ఫిజో నాయకత్వాన తిరుగుబాటు ప్రారంభించారు. వారికి చైనా, పాకిస్తాన్‌ల నుంచి ఆయుధసహాయం, సైనిక శిక్షణ లభించాయి. ఇండియాపై తమ సార్వభౌమాధిపత్యాన్ని కోల్పోవడంతో మనస్సు సరిపెట్టుకోలేని కొందరు బ్రిటిష్ జాతీయుల నుంచి వారికి నైతిక సమర్థన కూడా లభించింది. మైకేల్ స్కాట్‌వంటి కొందరు ప్రబుద్ధులు నాగజాతికి ప్రత్యేక రాజ్య ప్రతిపత్తి గుర్తించి ప్రచారం చేయడం, ఐక్యరాజ్యసమితి వరకు ఈ విషయాన్ని తీసుకువెళ్ళాలని ప్రయత్నించడం జరిగింది.

బయటి దేశాలనుంచి లభించిన సహాయంతో, సమర్థనతో కొందరు నాగ విప్లవకారులు ఇండియాకు ఒక దశాబ్దానికిపైగా పెద్ద చికాకును కల్పించగలిగారు. చైనాలో, పాకిస్తాన్‌లో గెరిల్లా పద్ధతి పోరాటంలో శిక్షణ పొంది, అధునాతనమైన ఆయుధాలతో రావడం, నాగప్రాంతంలో దౌర్జన్య వాతావరణాన్ని సృష్టించడం జరిగింది. శాంతిసామరస్య విధానాలతో వారిని మంచి మార్గానికి తీసుకురావడానికి వారి ప్రతినిధులతో భారత ప్రభుత్వం సుదీర్ఘ చర్చలు సాగించింది. కాని, ప్రయోజనం లేకపోగా, చివరికి వారిపట్ల కఠిన వైఖరిని అవలంబించి, నిర్దాక్షిణ్యంగా అణచివేయక తప్పలేదు.

అయితే, అదే సమయంలో నాగప్రాంతీయుల ప్రత్యేక సంస్కృతిని, జీవన విధానాన్ని పరిరక్షించడానికి, వారిలో స్వయం పరిపాలన వాంఛను సంతృప్తిపరచడానికి భారత ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు గైకొన్నది. వాటిలో ముఖ్యమైనది అస్సాం నుంచి ఆ ప్రాంతాన్ని విడదీసి ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని ప్రసాదించడం. ఇప్పుడు నాగప్రాంతం దేశంలోని వివిధ రాష్ట్రాలకుగల ప్రత్యేక ప్రయోజనాలన్నింటిని పొందుతూ, ఆర్థికంగా, విద్యా విషయికంగా పురోగమిస్తున్నది.

ఇటీవల కొన్ని నెలల క్రిందట నాగ విప్లవోహులలో ఒక వర్గానికి చెందినవారు పెద్ద సంఖ్యలో ఆయుధాలతో సహా ప్రభుత్వానికి లొంగిపోయారు. వీరిని సరిహద్దు భద్రతా దళంలో చేర్చుకొనడం కూడా జరిగింది. అయినా, ఇప్పటికి కూడా ఈ సమస్య పూర్తిగా సమసిపోయిందని చెప్పలేము. సుమారు ఒక వెయ్యి మంది విద్రోహవర్గంవారు మిగిలి వున్నారు. వీరు ఫిజోనుంచి రహస్యదేశాలను పొందుతూ, హత్యాకాండను పాల్పడుతున్నారు.

నాగాల్యాండ్ దశమ వార్షికోత్సవానికి ముఖ్యాతిథిగా హాజరైన ప్రధాని ఇందిరా గాంధి ఇట్టి దౌర్జన్యకారులను ఉద్దేశించే, శని వారంనాడు కోహిమాలో ప్రసంగిస్తూ, వ్యక్తుల పట్ల దౌర్జన్యకాండను విడనాడవలసిందని, దాన్ని ఏ ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు. నాగాల్యాండ్ సర్వతోముఖాభివృద్ధి కృషిలో పాలుపంచుకొనడానికి ముందుకు రావలసిందిగా ఆమె వారికి హితబోధ చేశారు. ఇరవై ఏళ్ళుగా తాము సాగించిన దౌర్జన్య చర్యలవల్ల ఏమీ సాధించలేకపోయినట్టు ఇరవైనా అజ్ఞాత నాగాలు గ్రహించి వాటిని కట్టిపెట్టడం, తమ ప్రాంతం అభివృద్ధికి శాంతియుతంగా జరుగుతున్న కృషిలో పాలుపంచుకోవడం కూడా ఈ సందర్భంగా ప్రధాని ఇందిరా గాంధి ఇచ్చిన సందేశం.

హైదరాబాద్‌లో ఉపాధ్యాయుల ధరణి

సచివాలయం ఎదుట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 1— ప్రభుత్వ పరిపాలన సంబంధాల అధీనంలో వున్న విద్యాసంస్థలు నూటికి నూరుపాళ్ళు గ్రాంటులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ, రోస్టా, రాయలసీమ ప్రాంతాలకు చెందిన మునిసిపల్ ఉపాధ్యాయులు నేడు సచివాలయం ముందు ఒక రోజు ధరణ జరిపారు.

మునిసిపాలిటీల అధీనంలో వున్న పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, తమ ప్రొబేషన్ పంచ్ డిక్లేరేషన్లకు తగిన రక్షణ కల్పించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

జాతీయ ఉపాధ్యాయ సంఘం. మునిసిపల్ ఉపాధ్యాయుల సంఘం. ఉపాధ్యాయ పరిషత్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న ధరణలో 150 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాసనమండలి సభ్యులు శ్రీయుతులు పున్నవ గిరిధరరావు, కె కోటేశ్వరరావు, ఎ. మజుందారులు ధరణలో పాల్గొన్నారు.

తెలంగాణా ఉపాధ్యాయ సంఘం నాయకుని విజ్ఞప్తి

తెలంగాణా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోపాల్ నేడొక ప్రకటన చేస్తూ, సెలెక్షన్ గ్రేడ్ 1969 ఏప్రిల్ నెల నుంచి ఇవ్వాలని కోరారు.

కేంద్ర మంత్రుల చర్చలు

(1వ పేజీ తరువాయి)

వారిలో శ్రీయుతులు ఎస్. సిద్ధారెడ్డి, పి. జనిరెడ్డి. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు కూడా వున్నారు.

పెక్కుమంది పార్లమెంట్ సభ్యులు కూడా వారితో చర్చలు జరిపారు.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి కేంద్ర నాయకులతో సావధానంగా చర్చలు జరిపారు. అయితే తన చర్చల వివరాలను తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

విభిన్న వర్గాల లెజిస్లేటర్ల సంప్రతింపులు

నేటి సాయంత్రం లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరగనున్న దృష్ట్యా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులతో పాటు పార్టీ నాయకత్వానికి అభ్యర్థులుగా వున్న ఇతరులను కూడా బలపరుస్తున్న లెజిస్లేటర్లు విడివిడిగా సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. తమ అభ్యర్థుల విజయావకాశాల గురించి పరిశీలించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి నాయకులు నాయకత్వం సమస్యపై ప్రధాని నిర్ణయానికి కట్టుబడి వుండగలమని అధిష్ఠానవర్గం ప్రతినిధుల ముందు పునరుద్ఘాటించారు.

శ్రీ కృష్ణమూర్తి నాయుడు గృహంలో కార్యాచరణ సమితి సభ్యుల సమావేశం జరిపి పార్టీ నాయకత్వం సమస్య గురించి చర్చించారు. వారు తర్వాత దిల్లీలోని అతిథి గృహంలో కేంద్ర నాయకులను కలుసుకొన్నారు.

ఈ సమావేశం నుంచి కాము వాకౌట్ చేసినట్టు కొందరు సమితి సభ్యులు చెప్పారు. పార్టీ నాయకత్వానికి కొందరు అభ్యర్థుల పట్ల సమితి నాయకులలో కొందరు తమ సముఖత్వాన్ని వ్యక్తం చేయడం తమకు బాధకలిగించినట్టు వారు తెలిపారు. సమితి సభ్యులు కూడా తమ అభిప్రాయ ప్రకటనకు వేచి వుండాలని వారు కోరారట.

పార్టీ నాయకత్వం సమస్యపై సమితి తరఫున మాట్లాడే హక్కు ఎవరికీలేదని వారు అన్నారు.

అయితే, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి నాయకులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వారాంతపు జరిగించిన వాదాన్ని ఖండించారు. సమితి ఇటీవలికి కొనసాగుతున్నదని ఆయన గట్టిగా చెప్పారు.

1971 యుద్ధంలో ఇండియా విజయం

రక్షణరంగాలపై నాయకులుంచిన విశ్వాసమే కారణమని నారా పశాధిపతి ఉద్ఘాటన

ఢిల్లీ, డిసెంబరు 30— దేశ నాయకత్వం, రక్షణ దళాలపై అచంచల విశ్వాసం వుంచడమే, 1971 లో పాకిస్తాన్‌పై మన విజయానికి కారణమని నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎం. కోహ్లీ మొన్న ఇక్కడ అన్నారు.

యుద్ధ సందర్భంగా ప్రధాని, ఇతర నాయకులు, "మాకు యుద్ధంగురించి ఏమీ తెలియదు. మీరు చేయవలసిందేదో దానికి సమయమిచ్చి" అని త్రివిధ దళాధిపతులతో అన్నారని శ్రీ కోహ్లీ చెప్పారు.

అడ్మిరల్ కోహ్లీ ఇక్కడ సైనిక రెడ్ క్రాస్ సమావేశంలో మాట్లాడుతూ, రక్షణ దళాలపై ప్రజలకు నమ్మకం వుండడం వల్ల ఇటీవల జరిగిన యుద్ధంలో మనం విజయం సాధించగలిగామని అన్నారు.

"రాష్ట్ర నాయకత్వం సమస్యపై ప్రధాని ఇంకా నిర్ణయం చేయలేదు"

అయితే, లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక పోటీలేకుండా జరగగలదని శ్రీ శర్మ విశ్వాసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 30—

రాష్ట్ర నాయకత్వం సమస్యపై "ప్రధాన మంత్రి ఇంతవరకు ఎట్టి నిర్ణయం చేయలేదని" శుక్రవారం ఢిల్లీ నుంచి ఇక్కడికి చేరుకున్న కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకర్ దయాళ్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఆమె నిర్ణయం తీసుకునే వుంటే తనకు చెప్పివుండేవారని ఆయన అన్నారు.

అయితే, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీ వుండకపోవచ్చుననే తాము భావిస్తున్నామని అన్నారు.

శ్రీ శర్మతోపాటు ఈరాత్రి యిక్కడకు వచ్చినవారిలో కేంద్ర హోం మంత్రి శ్రీ దీక్షిత్, రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీయుత మరకతం చంద్రశేఖరన్ కూడా వున్నారు.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నూతన నాయకుని ఎన్నిక సాఫీగా జరుగగలదన్న విశ్వాసాన్ని శ్రీ శర్మ, శ్రీ దీక్షిత్ వెలిబుచ్చారు.

అయితే, తాము ముందుగానే ఒకనిర్ణయం చేసుకుని యిక్కడికి రాలేదని శ్రీ శంకర్ దయాళ్ శర్మ అన్నారు.

ఇక్కడికి వచ్చిన వెంటనే పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ శర్మ, శ్రీ దీక్షిత్ వేర్వేరు ఇంటర్వ్యూలలో, నాయకత్వం ఎన్నిక విషయంలో ఎట్టి చిక్కు వుండబోదన్న ఉద్దేశంతో వున్నామని అన్నారు.

"నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా వుండగలదని," పోటీవుండదని శ్రీదీక్షిత్ స్పష్టంగా చెప్పారు. కాని శ్రీ శర్మ పరిణత ధోరణితో మాట్లాడుతూ, "నే నే దీ వూహించను లేదు. దేనినీ కాదనడం లేదు"ని అన్నారు.

ఎన్నిక జరిగే పద్ధతి

నాయకుని ఎన్నిక ఏ పద్ధతిలో జరపాలని అనుకుంటున్నారని ప్రశ్నించగా, లేపు మధ్యాహ్నం వరకు ఈ విషయమై ఏ నిర్ణయం చెప్పలేమని శ్రీ శర్మ అన్నారు.

పోటీ పోటీ వుంటుందని వూహిస్తున్నారా అని అడుగగా, అట్టి దేమీ వుండదనే అనుకుంటున్నానని కూడా ఆయన అన్నారు.

తిరిగి మీరు నాయకత్వం వ్యవహారంపై ప్రధానిని సంప్రతిస్తారా అని అడుగగా, "ప్రత్యేక పరిస్థితి తలెత్తితే సంప్రతిస్తాను" అని శ్రీ శర్మ అన్నారు.

ఈ రోజు ఒక నాయకునికి వ్యతిరేకంగా ప్రారంభమైన సంతకాల ఉద్యమం గురించి ప్రస్తావించగా, ఆ విషయం తనకు తెలియదని శ్రీ శర్మ అన్నాడు. ఈ విషయం చూస్తానని అన్నారు.

శ్రీ దీక్షిత్ మాట్లాడుతూ రాష్ట్ర సమస్యపై పట్నూత్రత పథకం అందరి అంగీకారంతో రూపొందినదని అట్టి సమైక్య ధోరణి నాయకత్వం సమస్యపట్ల కూడా ప్రదర్శితం కావలదని అభిప్రాయపడినట్లు తెలిపారు. సమితి సభ్యులు కూడా తమ అభిప్రాయ ప్రకటనకు వేచి వుండాలని వారు కోరారట.

పార్టీ నాయకత్వం సమస్యపై సమితి తరఫున మాట్లాడే హక్కు ఎవరికీలేదని వారు అన్నారు.

అయితే, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి నాయకులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వారాంతపు జరిగించిన వాదాన్ని ఖండించారు. సమితి ఇటీవలికి కొనసాగుతున్నదని ఆయన గట్టిగా చెప్పారు.

నాయకుని నిర్ణయాధికారం ప్రధానికే అప్పగింత

(1వ పేజీ తరువాయి)

జాతీయ ప్రయోజనాల రీత్యా సర్వత్రంగా, ఉన్నతంగా వ్యవహరించగలరని మాకు తెలుసు" అని ఆయన అన్నారు.

సమావేశం అనంతరం కమిటీ హాలులో జరిగింది. సమావేశ స్థలంవద్ద పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. లెజిస్లేటర్స్‌కు, పత్రికా విలేకరులకు మాత్రమే ప్రవేశాన్ని పరిమితంచేశారు.

సమావేశం పలితంకోసం ఉదుటపెట్టుకుని వేచివున్నారు.

శ్రీ నరసింహారావు చేపలను ప్రస్తుతించే తీర్మానాన్ని డాక్టర్ శర్మ ప్రతిపాదించారు. తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కూడా శ్రీ నరసింహారావు చేసిన చేపలను, త్యాగాలను అభినందించారు.

గతాన్ని ఒక పీఠికలాగా విస్మరించి, సమైక్యంగా వ్యవహరించాలని. ప్రధాని ఎవరిని నాయకునిగా నిర్ణయించినప్పటికీ అమోదించాలని శ్రీ రెడ్డి సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పట్నూత్రత పథకం ద్రింద కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలులో కేంద్రానికి శ్రీ నరసింహారావు తమ అమూల్య సలహాలు ఇస్తూ ముందు కూడా ఇవ్వగలరన్న విశ్వాసాన్ని డాక్టర్ శర్మ వెల్లడించారు.

శ్రీ నరసింహారావుకు ఆయన అభినందనలు తెలియజేశారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ దీక్షిత్, శ్రీ నరసింహారావు పార్టీ నాయకునిగా ఎన్నుకొనడంలో తన భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. శ్రీ పి. వి. ని ఆయన ప్రశంసించారు.

లోగడ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న సంక్షోభం గురించి ప్రస్తావించి, పట్నూత్రత పథకం రూపొందించడంలో నూతన అధ్యక్షుడు పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు.

ఈ పథకం రాష్ట్ర నాయకులు, శ్రీమంత్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేకంగా కృషి చేశారని. దీనిని సక్రమంగా అమలు జరపడానికి అందరు సభ్యుల సహకారం అవసరమని ఆయన సూచించారు

ఈ బృహత్తర కార్యక్రమంలో సభ్యులు సహకరించగలరన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు జరిపితే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి శీఘ్రగతిని జరుగుతుందన్న ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తంచేశారు.

తాము రేపు ఉదయం పది గంటలకు ఢిల్లీ తిరిగి వెళ్ళుతున్నామని. తమలో ఏమైనా చెప్పదగినవి వున్నట్లయితే సభ్యులు తమను కలుసుకొన వచ్చునని ఆయన తెలియజేశారు.

సమావేశం. చివర ముగుసు కేంద్ర నాయకులకు శ్రీ నరసింహారావు పూలదండలు వేశారు. శ్రీ నరసింహారావుకు డాక్టర్ శర్మ పుష్పమాల వేశారు.

సమావేశం 30 నిమిషాలలో ముగిసింది.

సమావేశానికి 214 మంది ఎం. ఎల్. ఎ.లు. 65 మంది ఎం. ఎల్. సి.లు హాజరయారు.

'కాంగ్రెస్ వారంతా ఐక్యం కావాలి'

శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 1— విడి చేసుకొనవచ్చు.

'ఇండో-చైనా భద్రత మాకు ప్రధానం'

ఆసియా భద్రతా వ్యవస్థ ప్రతిపాదనపై వియత్నాం విప్లవ ప్రభుత్వం వ్యాఖ్య

కలకత్తా, డిసెంబర్ 1— సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన "ఆసియా భద్రతా వ్యవస్థ" గురించి మీ అభిప్రాయ మేమిటన్న ప్రశ్నకు, దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం విదేశాంగ మంత్రి శ్రీమతి బిన్ సమాధాన మిస్తూ, తమ ప్రభుత్వం "ఇండో-చైనా భద్రతగురించి ఎక్కువ ఆందోళన పడుతున్నదా"ని అన్నారు.

శ్రీమతి బిన్ రష్యా, పోలెండ్, హంగరీ పర్యటనకు వెళుతున్న విప్లవ ప్రభుత్వం అధ్యక్షుడు గుయెన్ హువాతో వెంట వెళుతున్నారు. వీరు కలకత్తా విమానాశ్రయంలో నేడు కొంతసేపు ఆగినప్పుడు విలేకరులు కలుసుకున్నారు.

"ఇండో-చైనాలో మాకు భద్రత అవసరం. ఇక్కడ దురాక్రమణ యుద్ధానికి అమెరికన్ పూర్తిగా స్వస్తి చెప్పాలని మేము కోరుకుంటున్నాం" అని ఆమె అన్నారు. "ఇండో చైనీస్ ప్రజల ప్రాథమిక జాతీయ హక్కులను మేము గౌరవిస్తున్నాం" అన్నారు.

దక్షిణ కొరియా సేనల అప్రమత్తత

సియోల్, డిసెంబర్ 1— దక్షిణ కొరియన్ సైన్యాన్ని తరలించి అప్రమత్తతతో వుంచినట్లు దక్షిణ కొరియా నేడు ప్రకటించింది.

దక్షిణ కొరియన్ భూభాగంలోని ఉత్తర కొరియన్లు చొరబాటు ప్రకటించేందుకు తగ్గ దుర్గ తీసుకున్నట్టు అనుమానంలో వుంది. మొత్తం సైన్యాన్ని, నావికా, వైమానిక దళాలను అప్రమత్తతతో వుంచారు.

ఉత్తర కొరియాలోని విశ్లేషకులు నిర్దిష్ట రేఖ సమీపాన వున్న అయిదు దీవుల చుట్టూ వున్న జలాలపై అధికారం తమదేనని ఉత్తర కొరియా నేడు ప్రకటించడంతో ఈ దుర్గ అవసరమైంది.

ఉత్తర కొరియాలోని విశ్లేషకులు నిర్దిష్ట రేఖ సమీపాన వున్న అయిదు దీవుల చుట్టూ వున్న జలాలపై అధికారం తమదేనని ఉత్తర కొరియా నేడు ప్రకటించడంతో ఈ దుర్గ అవసరమైంది.

ఇండో-సోవియట్ వాణిజ్యం

కోటి రూపాయలకు చేరగల అపరాధం

న్యూఢిల్లీ, డిసెంబరు 1— 1973 వ సంవత్సరంలో భారత పోలెండ్ దేశాల మధ్య వ్యాపారం కోటి రూపాయలకు చేరగలదని నేడిక్కడ లాంఛన పూర్వకంగా సమావేశమైన భారత పోలెండ్ వాణిజ్య వ్యవహారాల అధికారులు అంచనావేశారు.

రెండు దేశాలమధ్య ప్రస్తుతం కొనసాగుతున్న వ్యాపార పద్ధతులపట్ల తమకు పరిశీలనలు జరిపారు.

నీటిరవాణా ప్రణాళికపై సర్వేసుగా ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 1— రాష్ట్రంలోని దిన్న, మధ్యతరహా రేవులలో ద్వారా జరిగే నీటి రవాణాను అనుసరించి ప్రతిపాదనమైన సర్వేసుగా గవర్నరు ప్రకటించారు.

పోవరంకంటే పట్నూత్ర పథకం వల్లనే ప్రయోజనం అధికమని ప్రజలకు నచ్చ చెప్పేందుకు కాంగ్రెస్ వాదులంతా సమైక్యతతో పనిచేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఈ సాయంత్రం ఇక్కడ కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాదులు బలమత్యంతో ప్రజలకు నచ్చ చెప్పి ప్రతిష్ట పెంచుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగంలో ప్రధానమైన వివరాలు ఈ దిగువ యిస్తున్నాం:

నాయకుణ్ణి నిర్ణయించే బాధ్యత ప్రధానికి అప్పగిస్తూ మీరు తీసుకు శ్రీ నరసింహారావు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

నేను మొదటినుంచి ఆమె యందు మా విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూనేవున్నాను. నాయకత్వం విషయంలో ఆమె ఏ వ్యక్తిని నిర్ణయించినా, అతనికి సంపూర్ణ సహకారం యిస్తామని చెప్పాను. నాయకత్వానికి మేమందు అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారో అందరి అభ్యర్థుల విషయం అమెకు తెలుసు. కాబట్టి ఆమె నిర్ణయించే ఏ యోగ్యుని పనిని హృదయపూర్వకంగా ఆమోదించి, సహకరించాలి. మనకు ఎన్ని విభేదాలు వున్నా గతాన్ని విస్మరించి పోయి, రాష్ట్రం, ప్రజల పేరిట ప్రయోజనాల దృష్ట్యా అంతా ఐక్యంగా ప్రవర్తించుటంకే, ఇవి వరకు మనలో కాంగ్రెసు ఉన్న మేము ప్రతిష్టలు యింకా ఇనుమడిలు

కర్ణాటక విద్యార్థుల ఆందోళనలో దౌర్జన్య సంఘటనలు

పోలీసులచే దాష్టీకాయి ప్రయోగం; లాఠీ ఛార్జి

బెంగుళూరు, డిసెంబరు 1— ఇర్వురు 30 కిలోమీటర్ల దూరంలోని ఒకపట్టణాలలో దౌర్జన్యవాతావరణానికి పాల్పడిన విద్యార్థి సమూహంపై చివరగా పోలీసులు దాష్టీకాయి ప్రయోగించారు: లాఠీఛార్జి చేశారు.

విద్యార్థులు కాల్పులపట్టం ప్రారంభించడంతో పోలీసులు ఈ చర్య గైకొన్నట్లు ఇర్వురుపై అధికార సమాచారంపట్టి తెలుస్తున్నది.

కర్ణాటక పురవాలక శాఖమంత్రి శ్రీ బి. జనపరింగప్ప ఇటీవల మైసూరులో రచ్చక సాహిత్యంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు.

ఈ సంఘటన అనంతరం పోలీసులు 144 వ సెక్షన్ విధించారు. విద్యార్థులు పంపిన రాష్ట్రపతి పోలీసులు కొందరు గాయపడ్డారు.

రాయచూరులోనూ విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగా వున్నది.

సలుగురు విద్యార్థులకు రస్టిపోట్లు

శ్రీ జనపరింగప్పకు వ్యతిరేకంగా విద్యార్థులు జరుపుతున్న ఆందోళన నేడు అలంపుర రోజున హింసాత్మక తత్వాలు జరిగాయి. ఇక్కడి స్వామాలేజి సమీపంలో ఎలుపు విద్యార్థులకు రస్టిపోట్లు తగిలాయి.

ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. నలుగురు విద్యార్థులను ఆసుపత్రిలో చేర్చారు.

ఇదే కాలేజి సమీపంలో బెంగుళూరు ట్రాన్స్‌పోర్టు సర్వీసుకు చెందిన బస్సుపై రాళ్ళు విసిరారు.

ఇంధన-సోవియట్ ఒప్పందంపట్ల మురార్జీ వైఖరి

బొంబాయి, డిసెంబరు 1— రష్యాతో కొత్తగా కుదుర్చుకొన్న ఒప్పందంకారణ ఇండియా రక్షణ రష్యాపై ప్రత్యేక హక్కులను సంతరించుకోవలసినట్టయితే ఆ ఒప్పందపత్రం ప్రస్తుత ప్రభుత్వానికి "చివరి బాధ్యతల్ని రాగలదు" అని సంస్థా కాంగ్రెసు నాయకుడు మురార్జీ దేశాయ్ వ్యాఖ్యానించారు.

"ప్రోగెసివ్ గ్రూపు" పేరు ఇక్కడ ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ అలా అన్నారు.

సమర్‌గుహ హర్షం

న్యూఢిల్లీ, డిసెంబరు 1— భారత–సోవియట్ దేశాల మధ్య ఆర్థిక సహకారానికి రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరినందుకు పార్లమెంటులో సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సమర్‌గుహ హర్షం ప్రకటించారు

రైల్వే ఉద్యోగుల పేస్కేళ్ళ సవరణపై చర్చలు

ప్రభుత్వానికి సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— రైల్వే ఉద్యోగుల పే స్కేళ్ళు, అనీస వేతనాల సవరణకు సంబంధించి ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరపవలసిందిగా అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సెప్టెంబరు నెలలో ఇక్కడి జరిగిన సమాఖ్య జనరల్ కౌన్సిల్ సమావేశంలో చర్చలు ప్రారంభించడానికి ప్రభుత్వానికి జనవరి ఆఖరు వరకు గడువు యిచ్చింది.

ప్రభుత్వం తమ కోర్కెలను అంగీకరించని పక్షంలో భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించడంకోసం సమాఖ్య వర్కింగ్ కమిటీ ఫిబ్రవరి మొదటివారంలో సమావేశం జరుపుతుంది.

బోనస్‌కు సంబంధించి, బోనస్ సమీక్ష సంఘం సిఫారసుల నిమిత్తం రెండు నెలలు వేచిచూడాలని సమాఖ్య నిర్ణయించింది.

ప్లానింగ్ సమస్యలపై ఇండో-సోవియట్ అధ్యయన బృందం

న్యూఢిల్లీ, నవంబర్ 30— ప్లానింగ్ విషయంలో ఇండో-సోవియట్ అధ్యయన బృందాన్ని ఏర్పరచాలని. భారత ప్రణాళికా సంఘానికి, సోవియట్ ప్రణాళికా సంఘానికి మధ్య సహకారం గురించి బుధవారం ఉన్నదం ఉద్దేశించింది.

అఖిల భారత ప్రణాళికా సంఘం సభ్యులు, సోవియట్ ప్రణాళికా సంఘం సభ్యులు పాల్గొంటారు. వీరికి ఉభయపక్షాల మంత్రి మండలి ప్రతినిధులు సహాయపడుతూ పుంటారు

ఎయిర్‌లైన్స్ సంస్థ ఉద్యోగులకు నెలకు రు. 50 చెల్లింపు

తాత్కాలిక సహాయం క్రింద

న్యూఢిల్లీ, నవంబర్ 30— ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలో వెయ్యి రూపాయల వరకు వేతనాలు తీసుకుంటున్న ఉద్యోగులకు తాత్కాలిక సహాయం క్రింద నెలకు 50 రూపాయలు చొప్పున చెల్లించనున్నట్లు ఎయిర్ చీఫ్ మార్షల్ శ్రీ పి. సి. లాల్ నేడు ఇక్కడ ప్రకటించారు. ఉద్యోగులకు గత ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ సహాయం అభిసుంచిన అయన పేర్కొన్నారు.

ఎయిర్‌లైన్స్ సంస్థను దురాశా ఇచ్చులు వల్లనే విపరీతమైన నష్టాలు వాటిల్లుతున్నాయని శ్రీ లాల్ అన్నారు.

కుక్క, కోతి మధ్య విచిత్ర స్నేహం

బెంగుళూరు నవంబరు 30— నగరంలోని గాంధి బజార్ సమీపంలోగల గవిపురం గుట్టహళ్ళిపద్దర ఒక కోతి, కుక్కల కలుసుకోవడం ఇక్కడి ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది.

ప్రతిరోజు ఉదయం 9–30— 10–30 గంటల మధ్య కోతి, కుక్కకొసం వెదికి చూస్తుంటుందని ఆ ప్రాంతం ప్రజలు చెప్పారు. కుక్క వచ్చిన వెంటనే కోతి దాన్ని పట్టుకుని ప్రేమతో సవారీ చేస్తుందట.

"నాయకత్వం సమస్యను ప్రధాని నిర్ణయానికి విడిచిపెట్టాలి"

రాష్ట్ర సమగ్రత పరిరక్షణ దృష్ట్యా ఇది ముఖ్యావసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 1— ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కొత్త నాయకుని ఎన్నిక సమస్యను ప్రధాని నిర్ణయానికి విడిచిపెట్టడం రాష్ట్ర సమగ్రతను, పరిరక్షించడానికి ఇది ముఖ్యావసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తన మిత్రులను తాను చెప్పగల సలహా రాష్ట్ర నాయకత్వ సమస్యను ప్రధానికి వదలివేయాలని మాత్రమేనని అయన ఉద్ఘాటించారు.

నాయకత్వం సమస్యను ప్రధాని నిర్ణయానికి వదలివేయడం విశేషవంతం కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

అయితే, లెజిస్లేటర్లు తమ అభిప్రాయాలను కేంద్ర నాయకులకు తెలియపరచవచ్చునని, కొత్త నాయకుని నిర్ణయించడంలో వారి అభిప్రాయాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమకు జ్ఞప్తిలో వుంచుకుంటారని అయన అన్నారు.

వారు శ

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

గాంధీజీ నిర్యాణానికి ముందు

పటేల్, నెహ్రూల భేదాభిప్రాయాలు

వారి స్వభావాలు విభిన్నమైనవి; వారు పుట్టి పెరిగిన పరిస్థితులు విభిన్నమైనవి; ఆయా సమస్యలపట్ల వారి దృక్పథాలు విభిన్నమైనవి; వాటికి ఇవ్వవలసిన ప్రాధాన్యక్రమంపట్ల వారి అభిప్రాయాలు వేర్వేరు; అయినప్పుడు. ఇండియా ప్రధానిగాను, ఉపప్రధానిగాను కలిసి పనిచేయవలసివచ్చి నప్పుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ల మధ్య పెక్కు అభిప్రాయ భేదాలు ఏర్పడడంలో ఆశ్చర్యం లేదు. నిజానికి. అంతకు పూర్వమే వారిద్దరి మధ్య అనేక సమస్యలపై అభిప్రాయ భేదాలు పొడసూపాయి. అయితే, రెండుఅంశాలవల్ల వారుకలిసి పని చేశారు. ఒకటి — గాంధీజీనట్ల ఉభయులకు వున్న భక్తి విశ్వాసాలు; రెండవది—దేశ సేవవల్ల ఇద్దరికీ వున్న ఆసక్తి

వీయభయులమధ్యవున్న విభేదాలు 1947 డిసెంబర్‌లో తీవ్రతరమైనాయి. వాటికి తక్షణకారణమిది: అజ్మీర్‌లో మతకలహాలు జరిగాయి. హోమ్ మంత్రిగా సర్దార్-పటేల్ ఆసమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. కాని, ఆశ్చర్యకరమైనదని కొన్ని ఫిర్యాదులు రావడంతో తాను వ్యయంగా అక్కడికి వెళ్ళాలని ప్రధాని నెహ్రూ అనుకున్నారు. కాని, తరచు లేదు. అందువల్ల, కన తరపున పరిస్థితి పరిశీలించి, తనకు వివేచిక సమర్పించడానికి ఆయన తన ప్రైవేట్ సెక్రటరీ శ్రీ హెచ్.వి.ఆర్. అయ్యంగార్‌ను అక్కడికి పంపారు. ఇందుకు సర్దార్ పటేల్ వెంటనే అభ్యంతరం చెబుతూ "అజ్మీర్‌కు మీరు అయ్యంగార్‌ను పంపాలన్న వార్త నాకు ఆశ్చర్యం కలిగించింది. దిగ్భ్రాంతి కలిగించిందంటే మరింత సమంజసంగావుంటుందేమో!" అని లేఖ వ్రాశారు.

ప్రధాని అధికారాలు

తీరితో ప్రారంభమైన అభిప్రాయ భేదాలు క్రమంగా తీవ్రమై చివరికి ప్రధాని అధికారాల సమస్య చర్చనీయాంశమైనది. సర్దార్‌కు నెహ్రూలేఖ వ్రాస్తూ ఇలా పేర్కొన్నారు:

"మనం పరస్పరం ఎంతగా గౌరవించుకున్నప్పటికీ, మన దృక్పథాలు విభిన్నమైనట్లు కనిపిస్తున్నాయి. నేను ప్రధానిగా కొనసాగాలంటే, నా స్వేచ్ఛకు భంగం కలుగకూడదు. ఎలా వ్యవహరించాలనే విషయంలో నాకు కొంతవరకు స్వేచ్ఛవుండాలి. లేకపోతే, నేను పదవీ విరమణ చేయడం మంచిది."

ఇందుకు పటేల్ జవాబు:

"మీ స్వేచ్ఛకు ఏ విధంగాను భంగంకలిగించడం నా ఉద్దేశ్యం కాదు...అయితే. మన మన పేర్వేరు దృక్పథాల ఔచిత్యం విషయంలో మన ఇద్దరి మధ్య ప్రధానమైన విభేదం వున్నదని తేలినప్పుడు మనం ఉభయులం సాధించదలచుకున్న లక్ష్యానికే భంగం కలుగుతుంది. ఇలాంటి పరిస్థితులలో మనం కలిసి పనిచేయడంకష్టం కాగలదు."

గాంధీజీ జోక్యం

ఈ దశలో ఈ సమస్యను గాంధీజీకి ఉభయులు నివేదించారు. గాంధీజీకి నెహ్రూ ఇలా వ్రాశారు:

"ప్రధాని పాత్ర ముఖ్యమైనదిగా వుండాలని నా అభిప్రాయం.విధానాల నిర్ణయంలోను వివిధ ప్రభుత్వ శాఖల కృషిని సమన్వయం చేయడంలోను ప్రధానికి ఎక్కువ బాధ్యత వుండాలి. ఈ విషయంలో అంతిమాధికారం మంత్రివర్గానిదే.అయితే, మనం ఎన్నుకున్న ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రధాని కీలకమైన పాత్ర నిర్వహించాలి. ఇది చాలా ముఖ్యం. లేకపోతే, మంత్రివర్గంలోను, ప్రభుత్వంలోను సమైక్యం వుండదు. విధ్వంసకరమైన పోకడలు తలయెత్తవచ్చు.

"నావియయంచెప్పవలసివస్తే,ప్రభుత్వంలో నేను నిర్వర్తించవలసిన విధులు రెండు. విదేశాంగమంత్రిగా నేను ఇతర మంత్రులందరవలెనేవ్యవహరించాలి. నాశాఖకూడా ఇతర శాఖలవలెనే వుండాలి. ప్రధానిగా అన్ని శాఖలతోను నేను వ్యవహరించాలి. నిజానికి ప్రభుత్వాధికారానికి సంబంధించిన అన్ని విషయాలను నేను చూచుకోవాలి. ఈ విధిని అంత సులభంగా నిర్వహించలేము. ఇందుకు సంబంధించిన అందరి సహకారం లభించినప్పుడే ఈ విధిని సక్రమంగా నిర్వర్తించడం సాధ్యంకాగలదు.

ప్రధాని విధి నిర్వహణ సందర్భంలో నేను కేవలం ఒక శాఖ అధినేతగాకాక, సమన్వయకర్తగా, పర్యవేక్షకుడుగా ప్రతి శాఖ విషయంలోను నేను జోక్యం కలిగించుకోనక తప్పదు. ఇతర మంత్రుల ప్రతిష్ఠకు దెబ్బతగలకుండా, నేర్పుతో, సహృద్భావంతో ఈ పనిని చేయాలి. సాధారణంగా ఇతర మంత్రుల పరిధిలో ప్రధాని జోక్యంకలిగించుకోకూడదు. అనవసరమైన జోక్యాలు లేకుండా వారు తమ విధులను నిర్వర్తించే స్వేచ్ఛవుండాలి."

పటేల్ అభ్యంతరం

ఈ వైఖరితో ఏకీభవించని సర్దార్ పటేల్ గాంధీజీకి ఈ కింది విధంగా వ్రాశారు:

"నా అభిప్రాయం ప్రకారం ప్రధాని ప్రతిపత్తి నిస్సందేహంగా ప్రబలమైనదే. సమాన హోదాకలవారిలో అయనది ప్రథమ స్థానం. కాని, తన సహచరులను త్రోసి రాజనే అధికారాలు అయనకు లేవు అలా వున్నట్లయితే, మంత్రివర్గానికి, మంత్రివర్గ సమష్టి బాధ్యతా సూత్రానికి అర్థంలేదు.

మంత్రివర్గ నిర్ణయాలు సమర్థంగాఅమలు జరిగేటట్టు, విభిన్న శాఖల మధ్య సంపూర్ణ రాకుండాను చూడవలసిన బాధ్యత పార్టీ నాయకుడుగాను, పరిపాలనా వ్యవస్థ అధినేతగాను ప్రధానిదే అని నా అభిప్రాయం. కాని, మంత్రివర్గ నిర్ణయాలను అమలు జరిపే బాధ్యతమాత్రం అందుకు సంబంధించిన మంత్రిదే. ఆయనకిందవున్నశాఖదే. ఆ మంత్రికి సలహాలివ్వడంద్వారాను,అతడితో సంప్రతించడంద్వారాను ప్రధాని ప్రభుత్వం పని జరిగేటట్టు చూడాలి. ఇందువల్ల,ప్రధాని ప్రాముఖ్యతకు దోహదం కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థ అధినేతగా ఆయన సమర్థంగా వ్యవహరించగలుగుతాడు. మంత్రివర్గ బాధ్యతా నిబంధనలకు, ప్రజాస్వామిక సూత్రాలకు కూడా ఇది అనుగుణంగా వుంటుందని నా ఉద్దేశం. నేను అర్థం చేసుకోగలిగినంతవరకు ఇది బ్రిటన్‌లో అమలులోవున్న సంప్రదాయం కూడా."

నెహ్రూ పట్ల పటేల్ గౌరవం

ఈ విషయంలో ఎవరి వైఖరి సరైనదో చెప్పడం కూడా కష్టమే. కాని, పరిపాలన ముఖ్యమైన విషయమిది; రెండవవారిని తోసిరాజు చేయాలని ఈ ఇద్దరిలో ఎవ్వరూ కోరలేదు. ఏగా, రెండవవారికోసం ఇద్దరు కూడా పదవీ విరమణ చేయడానికి సిద్ధపడ్డారు. ఈ విషయం గాంధీజీకి పటేల్ వ్రాసిన లేఖలోని ఈ కింది పేరా ద్వారా వ్యక్తమవుతుంది.

"మేమిద్దరం కలిసి పని చేసుకోలేకపోతే, నాను పదవీ పరిత్యాగం చేయగలనని కూడా ప్రధాని అన్నారు. ఈ సందర్భంలో ఎవరైనా వైదొలగవలసివస్తే, అది నేనే. ప్రజలకు చురుకుగా సేవ చేసే వయస్సు నాకు లేదు. దేశం ఏకగ్రీవంగా ఆమోదించిన వారు కనుక మన ప్రధాని. ఆయన నాకంటె చాలా చిన్నవారు. అంతర్జాతీయంగా ఆయన ఎంతో ప్రఖ్యాతి సంపాదించారు. నేనా ఆయనా అన్న సమస్య వస్తే ఆయననే ఎన్నుకోవాలి. అందువల్ల, ఆయన పదవీ విరమణ చేయడమనే ప్రశ్న లేదు."

విభేదాలను తొలగించిన గాంధీజీ ఆత్మత్యాగం

ఈ వివాద పరిష్కారానికి పటేల్, నెహ్రూలు గాంధీజీతో సమావేశం జరిపాలని అంగీకరించబడింది. ఇది జరిగేలోగా గాంధీజీ హత్య జరిగింది.

ఈ విషాద సంఘటనతో దిగ్భ్రమ చెందిన నెహ్రూ, పటేల్ తమ విభేదాలను కలిసి పనిచేయాలని నిశ్చయించుకున్నారు. నెహ్రూ, సర్దార్ పటేల్‌కు ఇలా వ్రాశారు:

"బాపూజీ నిర్యాణానంతరం దేశంలో ఏర్పడిన ఈ క్లిష్టపరిస్థితులలో మనం మిత్రులుగా, సహచరులుగా కలిసి పనిచేయడం నా ధర్మమను. మీ ధర్మమని కూడా నా అభిప్రాయం. అయితే, మనం కేవలం కృత్రిమత్వాన్నినటిస్తూ పనిచేయడంవల్ల లాభంలేదు. పరస్పర విశ్వాసంతో మనం పనిచేయాలి. నేను అలా పని చేస్తానని మీకు హామీనిస్తున్నాను. నాకు ఏదైనా సందేహం కలిగినా, ఇప్పుడు చెప్పినా మీకు ఆ విషయాన్ని అరమరికలేకుండా చెబుతాను. మీరు కూడా నాతో అలాగే వ్యవహరించగలరని ఆశిస్తున్నాను."

నెహ్రూ-పటేల్ రాజీ

ఇందుకు సర్దార్ పటేల్ ఇలా ప్రత్యుత్తర మిచ్చారు:

"ఇటీవల జరిగిన సంఘటనలు నాకు చాలా బాధ కలిగించాయి. నేను ఇటీవల బొంబాయి వెళుతూ పదవీ విరమణ చేయడానికి నాకు అనుమతి నివ్వవలసిందిగా గాంధీజీకి వ్రాశాను. కాని, ఆయన మృతితో పరిస్థితి మారింది. మనలను ఆవరించిన ఈ కీడు పరిస్థితివల్ల మనం కలిసి పనిచేయడంద్వారా ఏమి సాధించగలిగామన్న ఆలోచన చివరలో రేకెత్తింది. విషాద పరిస్థితులలో వున్న మన దేశ ప్రయోజనాల కోసం మనం కలిసి పని చేయాలని కూడా ఈ పరిస్థితి మనలను హెచ్చరిస్తున్నది."

ఈ ఇద్దరు నాయకుల గొప్ప తనమిది. కాని, తాము నెహ్రూ పటేల్‌ల అనుచర పని చెప్పుకొనే కొందరు అల్పబుద్ధులు వీరిద్దరిలో ఒకరిని పొగడుతూ రెండవవారిని తెగనాడడానికి ప్రయత్నిస్తూ వుంటారు. కాని, వీరిలో ఎవ్వరినీ మరొకరు పొగడవలసిన అవసరంలేదు. ముఖ్యంగా అల్పమైన ఆశలు గల అల్పబుద్ధులు వారిని పొగడవలసిన అవసరం అసలేలేదు

తమలో తమకు ఎన్ని విభేదాలున్నప్పటికీ, పటేల్, నెహ్రూలు జాతి దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ఎలా కలిసి సమర్థవంతంగా విపరిస్థితులపై "సర్దార్ పటేల్స్ కరస్పాండెన్స్"లోని అరవ సంపుటం. (నవజీవన్ పబ్లిషింగ్ హౌస్, అహమ్మదాబాద్—380014. వెల 30 రూపాయలు) దీన్ని ఎడిట్ చేయడంలో శ్రీ దుర్గాదాస్ యథా ప్రకారంగా తన ఉన్నత ప్రమాణాలను నిలబెట్టుకున్నారు.

(8వ కాలం తరువాయి)

వాతావరణాన్ని నిర్ణయించారు. నీరు తేల్చిన దేమిటంటే, బుధగ్రహం ప్రతి 88 రోజుల కొకసారి తన చుట్టూ తాను తిరుగుతుంటుంది. అంటే రెండుసార్లు సూర్యుని చుట్టూ తిరిగే లోపల తనచుట్టూ తాను మూడుసార్లు తిరుగుతుంది.

ఈ రకమైన ప్రదక్షిణలవల్ల, ఒక బుధ లోకపు రోజు (మనకు 176 రోజులు)లో అక్కడ అత్యధిక ఉష్ణం 625 డిగ్రీల వరకు పెరుగుతుంది. రాత్రివేళ ఇది మైనస్ 250 డిగ్రీల ఫారన్‌హైట్‌కు పడిపోతుంది.

బుధలోకంలో వాతావరణం. అదు స్కాంతక్షేత్రం వంటివి లేవనే చెప్పాలి. ఇంతకుమించి ఈ గ్రహం గురించి మరేమీ మనకు తెలియదు. మేరినర్—10 పరిశీలనవల్ల కొత్త సమాచారం తెలియరావచ్చు.

రజతోత్సవం జరుపుకుంటున్న విజయవాడ ఆకాశవాణి కేంద్రం భవనం

విశ్వరూపంపై శుక్ర, గురు గ్రహాలు ప్రసరిస్తున్న కొత్త వెలుగులు

నేడు శాస్త్రజ్ఞులు తమ పరిశోధనల నిమిత్తం పొరకుటుంబంలో రాత్రిపూట "నక్షత్రాల"వలె మిణుకు మిణుకుమని మెరిసే చుక్కలను ఉపయోగించుకొంటున్నారు. ఈ చుక్కలవంటివే అన్య గ్రహాలు. కొన్నేళ్ళక్రితం వరకు, భూపరిభ్రమణాన్ని గురించి మాత్రమే తెలుసు. వాతావరణంవంటి సమస్యలు, భూవనరులు గురించి పరిశీలించడానికి సాగర, భూగర్భ శాస్త్రజ్ఞులకు కొంత సదుపాయాలు మాత్రమే అందుబాటులో వుండేవి. ఇందుకోసం వీరు భూగోళాన్నే పరిశీలిస్తుండేవారు.

లాహోర్ కాంగ్రెసు అధ్యక్షపదవి: ఆదిలో నెహ్రూ నిరాకృతి కారణాలు

జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెసు కంటె ఎప్పుడూ ఒక అడుగు ముందే వుండేవారు. 1920 ప్రాంతాలలో ఆయన కాంగ్రెసు అగ్రనాయకుడుగా తలమెత్తి నప్పుడూ అంతే అనంతరం 1964వ సంవత్సరంలో ఆయన మరణించే ముందూ అంతే.

కాని, కాంగ్రెసులో తన స్థానానికి తిరుగు లేని సమయంలో అంటే 1930 ప్రాంతాలలో కూడా కాంగ్రెసు పుండవలసినంత పిన్న వాత్మకంగా పుండడంలేదని ఆయన చిరాకు పడేవాడు. తన మార్గాన్ని నడుస్తున్నట్టు కాంగ్రెసు కనిపించినా, తన విస్తృతార్థక కార్యక్రమాలను అమలుపరచడంలో అది వెనుకంజ వేస్తున్నదని కూడా ఆయన భావించలేదు. అయినా, జయప్రకాశ్ నారాయణ్ కంటె, రామ్‌మనోహర్ లోహియా కంటె, వల్లభభాయ్ పోదరుల కంటె, ఇతర సోషలిస్టుల కంటె వివేకవంతుడైనందున, కాంగ్రెసును ఆయన తెగనాడలేదు; దాని నుంచి వైదొలగనూ లేదు

కాంగ్రెసులో కన్సర్వేటివ్ శక్తులు వున్నప్పటికీ, అది ఒలీయమైన సాధనం. అలాంటి సాధనాన్ని వదిలి పెట్టడమంటే అది తనను కాదు నాయకుణ్ణి తన ఆయుధాన్ని వారసేయకూడదు. దాన్ని పడదు పిట్టాలి; దాన్ని ఇతర విధాల మెరుగుపరచాలి.

కాంగ్రెసుపట్ల జవహర్‌లాల్ నెహ్రూ వైఖరిపరిగా ఇదే. దానిపట్ల ఎంత అసంతృప్తి వున్నా, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా ఆయన చాలా కాలం పని చేశారు. 1929 డిసెంబర్‌లో దాని అధ్యక్షపదవి స్వీకారానికి ఆయన విముఖంగా వున్నప్పటికీ. ఆ పదవిని చివరకి ఆయన నిరాకరించలేదు. ఆ సమయంలో ఆయనలోని అంతర్ముఖుణ్ణి గాంధీజీకి ఆయన వ్రాసిన లేఖలలో ప్రస్ఫుట మౌతుంది.

1929-ఆగస్టు 13 వ తేదీన మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖలో ఆయన ఇలా పేర్కొన్నారు :

"నాకు సంబంధించినంతవరకు అధ్యక్ష పదవి ఒక భారమే. ఇతరులుకూడా దాన్ని ఒక బరువుగా, బాధపెంచేదిగా భావించవచ్చు నాపట్ల విశ్వాసం ప్రకటించే వ్యక్తులనిచూచి మీరు మోసపోరాదు కుంటాను. పెక్కుమంది సహృదయాలున్న సంపాదించగలడం నా అదృష్టం. అయితే, ఈ సహృదయాలవంటివారు నాలో నమ్మకం లేక పోవడంకూడా వుంది. నేను పరిశ్రమకి తగినవాణ్ణి కాను. నాకునేనే. వరాలను, పార్టీలను కట్టే రాజకీయవేత్తనన స్వత్వం నాలో లేదు."

ఎది రోజులు తర్వాత గాంధీజీకి ఆయన పంపిన టెలిగ్రాం :

"అధ్యక్ష పదవికి నా పేరును గురించి ఒత్తిడి చేయువలదని మనవి"

1929 నవంబరు 4 వ తేదీన కూడా— అంటే తాను అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాతకూడా ఆయన గాంధీజీకి వ్రాసిన లేఖలో ఇలా అన్నారు.

"నేను ఈ పదవికి తగిన వాడినికానని నాకు నమ్మకం కలిగింది ఈ సంవత్సరానికి మీరే అధ్యక్షపదవికి తగినవ్యక్తి. మీలవ్యాక్తి అమలపరిస్తున్న కాంగ్రెసు విధానమే కాంగ్రెసు విధానమైతే నేను కాంగ్రెసు అధ్యక్షుడుగా వుండలేను."

1929 లో కాంగ్రెసు అధ్యక్షపదవికి జవహర్‌లాల్ అంగీకరించడం ఒకవిధంగా ఆయనపట్ల రాజీయే అని/చెప్పాలి గాంధీజీ పట్ల ఆయన ప్రేమ గౌరవాలవల్లనే ఆయన రాజీ పడ్డాడు.

కాని, తన ఆలోచనలు, ఆదర్శాల విషయంలో ఆయన ఎవ్వరితో కూడా రాజీ పడలేదు ఈ విషయంలో కూడా ఆయన నిజమైన నాయకుడుగానే వ్యవహరించాడు. సిద్ధాంత విషయాలలో తప్పమాట నెగ్గించుకోలిగినప్పుడు అలాంటి నాయకులు చిన్న చిన్న విషయాలలో పట్టుపట్టరు.

1929 లో కాంగ్రెసు కన్సర్వేటివ్ వంత్రానే వున్నదన్న సంగతిని లెక్కపెట్టకుండా ఆయన తన అధ్యక్షోపన్యాసంలో మన సమస్యలకు విప్లవాత్మకమైన పరిష్కార మార్గాలను సూచించారు. ఒక సోషలిస్టువలె, ఒక ప్రతినిధిని కాను. నాకునేనే. వరాలను, పార్టీలను కట్టే రాజకీయవేత్తనన స్వత్వం నాలో లేదు."

పుస్తకాలు

1921 వ సంవత్సరం నెహ్రూ జీవితంలో ముఖ్యమైనది. ఆ తరువాత రెండు సంవత్సరాలు కూడా తక్కువైనవేమీ కావు. ఉప్పుసత్యాగ్రహోద్యమంలో ఏడుమికిలోమీటర్ల వ్యవధిలో రెండుసార్లు నెహ్రూ జెయిలుకు వెళ్ళడం. గాంధి—ఇర్విన్ ఒప్పందం. మోతీలాల్ మృతి— ఈ కాలంలోనే జరిగాయి. "నెలక్టెడ్ వర్క్స్ ఆఫ్ జవహర్‌లాల్ నెహ్రూ" అన్న గ్రంథంలో ఈ విషయం గురించి వ్రాయడం జరిగింది. (పీరియోట్ లాంగ్మన్. 36 ఏ. మౌంట్ రోడ్డు. మద్రాసు—2. వెల 60 రూపాయలు.)

మన జాతీయ నాయకులలో చాలామంది తక్కువగా మాట్లాడగలిగినవారు. వీరిలో చాలామంది పుస్తకాలు కూడా వ్రాశారు. కూడా ఎంతో ప్రయోజకరమైనవి.

అస్పృశ్యత—గాంధీజీ పోరాటం

తన బాల్యదశ నుంచికూడా గాంధీజీ అంటరాని తనానికి వ్యతిరేకే.

"ప్రకృతిపట్ల నాకున్న ప్రేమవల్లనే అస్పృశ్యతా సమస్య జీవితాంతంలోనే నా జీవితంలోకి ప్రవేశించింది. ఇతరు అంటరానివాడు. నీవు అంటుకోరాదు. అని మా అమ్మ నాతో అన్నప్పుడు, "ఎందువల్ల" అని నేను ఎదురుప్రశ్న వేశాను. అప్పటి నుంచే నా తిరుగుబాటు ప్రారంభమైనది." అని 1938 లో ఆయన వ్రాశారు.

ఇతర స్వాతంత్ర్యోద్యమ నాయకులవలె కాక, తన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో అస్పృశ్యతా నివారణను ప్రధానాంశంగా చేసింది గాంధీజీయే. ఒకానొక దశలో ఆయన అస్పృశ్యతను గురించి తప్ప మరొక సమస్యను గురించి ఆలోచించనైనా ఆలోచించలేదు. "కలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ మహాత్మాగాంధీ" అన్న గ్రంథం 51, 52 సంపుటాలలో ఈ దాన్ని గురించే వ్రాయడం జరిగింది (పబ్లికేషన్స్ డివిజన్. మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ న్యూఢిల్లీ-1 ఒక్కొక్క సంపుటం వెల: తొమ్మిది రూపాయలు.)

షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేక నియోజక వర్గాలను కల్పించాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించడమే 1932 లో ఆయన ఆమరణ నిరాహారదీక్ష వహించడానికి దారితీసిందన్నమాట నిజమే. కాని, దాని వెనుక అంతకుమించిన లక్ష్యంవుంది

"నేను పోరాడుతున్నది. నేను జీవించగోరుతున్నది. నేను సంతోషంగా మరణించడానికి కూడా సిద్ధపడేది అస్పృశ్యతా నివారణకే" అని ఆయన అప్పట్లో అన్నారు.

ఆయన నిరాహారదీక్ష హిందువులకు, దళిత జాతుల ప్రతినిధులకు మధ్య పూనా ఒప్పందం. లేదా ఎరవాడ ఒప్పందానికి దారితీసింది. ఈ దళిత జాతుల ప్రతినిధులలో అగ్రగణ్యుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్. తన వర్గానికి హానికరమైన ఆ ఒప్పందంపై తాను సంతకం పెట్టడానికి కారణం తన నిరాహారదీక్షద్వారా గాంధీజీ తీసుకువచ్చిన వత్తిడే అని ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ అన్నాడు. తాను కోరక పోయినా, గాంధీజీ ఆనాడు పూనిన నిరాహారదీక్షలో నిర్బంధం కూడా వున్నదని భావించిన వారు చాలా మంది వారికొందరు లేకపోలేదు.

తాను కోరిన తక్షణ లక్ష్యాన్ని ఆ ఒప్పందం ద్వారా సాధించినప్పటికీ, గాంధీజీకి అది సంతృప్తికలిగించలేదు. తన నిరాహారదీక్ష ముగింపు సందర్భంలో ఆయన బ్రిటిష్ ప్రజలకు ఒక సందేశమిస్తూ "పునీతీకరణ కార్యక్రమానికి ప్రారంభంగానే ఈ ఒప్పందాన్ని నేను పరిగణిస్తున్నాను.....అస్పృశ్యత అన్ని విధాల సమసిపోనంత వరకు నా అత్మక్షోభ సమసిపోదు" అని పేర్కొన్నారు.

ఆ తరువాత సంవత్సరంలో ఆయన తన జీవితాన్ని అస్పృశ్యతా నివారణకు అంకితం చేయడానికి ఈ అత్మక్షోభే కారణం. ఎన్నెన్ని రంగాలలో, ఏ యే విధాలుగా ఆయన అస్పృశ్యతా నివారణకు కృషి చేసింది ఆయనే వెలువడిన ఈ రెండు సంపుటాలలోను వున్నది.

పూనా ఒప్పందం తరువాత గాంధీజీ పదిహేను సంవత్సరాలపాటు జీవించాడు. ఆయన మరణించి కూడా రెండున్నర దశాబ్దాలైనది. అయినా, అంటరానితనం అలాగే వున్నది పట్టణ ప్రాంతాలలో అది చాలవరకు తగ్గిపోయివుండవచ్చు కాని, చాలా గ్రామప్రాంతాలలో అలాగే వున్నది.

గాంధీజీ కనుక నేడు జీవించి వుంటే హిందూమతాన్ని పట్టి పీడిస్తున్న ఈ రుగ్మతను తొలగించడానికి తాను ఎన్నిసార్లు అయినా నిరాహారదీక్షలను ఉద్యమించి వుండేవాడనని తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుకొని వుండేవాడే!

రెండు సాంకేతిక గ్రంథాలు

వైఎస్ఎస్ పబ్లిషింగ్ హౌస్‌వారు తాజాగా వెలువరించిన గ్రంథాలలో రెండు ఉన్నత స్థాయి సాంకేతిక గ్రంథాలు. ఒకటి ఆర్కిటెక్చర్ వృత్తిపై వ్రాసింది: రెండవది చాలా విధాలుగా ప్రత్యేకమైనది. (న్యూమెరికల్ కంట్రోల్‌ఆఫ్ న్యూఢిల్లీ-1) వాటి పేర్లు: "పరమెట్రిక్ ప్రోగ్రామ్, ఫెర్నాలజీ అండ్ ప్లానింగ్ ఫర్ గ్రోత్" (రచయిత అబిక్ కె. దాస్‌గుప్తా మెల 21 రూపాయలు) రెండవది "కంప్యూటిక్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్" (రచయిత రమేష్ కె. అరోరా. వెల 30 రూపాయలు.) ఈ రచయిత లిద్దరు తమ ఉన్నత విద్యను అమెరికాలోనే అభ్యసించారు; మీరిద్దరుకూడా తమ తమ రంగాలలో నిపుణులే.

సాంకేతికతరమైన భాషలో చెప్పాలంటే, ఎక్కువ కూడబెడితే, ఎక్కువ పెట్టుబడి పెడితే, ఎక్కువ ఉత్పత్తిచేయవచ్చునని, ఎక్కువ అభివృద్ధి కావచ్చునని భావించడం బూర్జువాలు శ్రీ దాస్ గుప్తా అంటారు.

ఉత్పత్తికి అవసరమైన విషయాలలో పెట్టుబడి ఒకటి మాత్రమేకాని, అదిఅన్నింటి కంటె ప్రధానమైనదికాదని ఆయన అంటారు.

అర్థికాభివృద్ధి సాధించాలంటే సాంకేతికాభివృద్ధి అవసరం. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని పిచిన పరిశ్రమలను పిన్నిరించాలి.

పాలన విధానంపై, ముఖ్యంగా నిర్బంధి విషయంలో అర్థిక హామిక శాస్త్రవేత్త మార్క్స్ వెబర్ సిద్ధాంతాలను మనం పునః పరిశీలించవలసిన అవసరం ఏర్పడింది. ఇందుకు కారణం దీనిపై అమెరికాలో కొత్త సిద్ధాంతాలు బయలుదేరడమేనని అరోరా అంటున్నాడు. వాటిని, నిర్వహణాన్ని పరిసరాల ప్రభావంకూడా వుంటుందనేది ఈ కొత్త సిద్ధాంతంలో భాగం. ఈ విషయాన్ని దృష్టిలో తీసుకోకుండా ఒక అభివృద్ధి చెందిన దేశంలోని సంస్థలలో ఒక నిర్మాణదేశంలోని సంస్థల నిర్వహణ తీరును పోల్చడం సరికాదని అయన అభిప్రాయం.

ఈ రెండు గ్రంథాలుకూడా నిపుణులు వ్రాసినవే. ఈ రెండు గ్రంథాలలోను కొత్త విషయాలు వున్నాయి. మన ప్లానింగ్ విధానాలు ఈ గ్రంథాలను ఉత్సాహంగా, శ్రద్ధతో చదవడం అవసరం.

రాశిచక్రం

	మిథు		కర్క. వృష
గురు శుక్ర	రాశిచక్రం		
రాహు	సూర్య	బుధ	

2-12-73 మొదలు 8-12-73 వరకు

(గ్రహస్థితి : మేషంలో శుక్రుడు; మిథునంలో శని. వృషభములు; బుధుడు 4 వ తేదీ పగలు 12 గంటల వరకు తులలో. తరువాత వృశ్చికంలో; వృశ్చికంలో సూర్యుడు; ధనుస్సులో రాహువు; మకరంలో గురు, శుక్రులు; చంద్రుడు. కుంభ. మీన, మేషాలలో.

* * *

వేళ్ళనగ పప్పునూనె ధరలు 7. 8 తేదీలలో మందీగా ఉంటవి.

మేషం : అశ్విని, భరణి, కృత్తిక, 1 పాదము.

బంధువులు మీదగ్గరకు వస్తారు. వారి వల్ల ముఖ్యమయిన వ్యవహారాలు పరిష్కారమవుతవి. కుటుంబంలోని వివాదాలు సద్దుకొంటవి. వాహనాలు. ఇప్పు సంపాదించుకొంటారు. ఉద్యోగంలో సంతృప్తిగా ప్రమోషను వస్తుంది. సంఘకార్యాలలో మీరు బాగా శ్రమపడతారుగాని. ఎవ్వరూ మీశ్రమను మెచ్చుకోరు. ఎలక్ట్రిసిటీలో చాలా జాగ్రత్తగా వుండండి. డబ్బుసరించి వివాదాలకు దిగవద్దు. శుభకార్యాల ప్రయత్నాలు సుముఖంగా కనబడుతవి 2. 3 తేదీలలో శ్రమ. ఖర్చులు. పుణ్యకార్యాలు

వృషభం : కృత్తిక. 2. 3. 4. పాదాలు. రోహిణి. మృగశిర 1.2 పా

ఎవరు ఎన్నివిధాల చిక్కులు పెటాలని చూచినా మీరు ఆ చిక్కులను తప్పించుకొంటారు ఈ వారం మీ ఉద్యోగం. వ్యాపారాలు చాలా ఉత్సాహవంతంగా నడుస్తవి ఈ పందరంలో మీరు కోరకుండానే మిత్రులు సహాయంచేస్తారు. ఉద్యోగంలో మీ హోదా పెరుగుతుంది కుటుంబంలో అస్తి, వస్తువులు గురించి తగాదాలవ స్తవి. ముఖ్యమైన ఆస్తులు మీ చేతుల పడేదు. మొత్తంమీద కుటుంబంలో అశాంతిగా వుంటుంది. అయినా భయపడనక్కరలేదు. 3. 4 తేదీలలో విజయవంతమైన ప్రయాణాలు; పుణ్యకార్యాలు.

మిథునం : (మృగశిర పా. 4. 5 పాదాలు ఆర్ద్ర 1. 2. 3 పా.

మీరు. వ్యవహారాలను ఎదుర్కోవలసి వస్తుంది అందువల్ల మీరు. అన్ని విధాల అవసరమయిన బలం సమకూర్చుకొనండి. డబ్బు అన్నిటికన్నా ప్రధానమయినహంగు. మీ తరపున ఉండి. మీరు సాయంచేయవలసిన కొందరు. మీరు అనుకోరు అలా పెట్టేటట్లు కనబడుతుంది. మీరు రరికయిన మాటల బలంతో, నిర్భయంగా. వ్యవహరించండి. ఒకే ఒకవ్యక్తి మీరు సహాయం చేస్తారు. ఈవారం. వస్తువులు. ఆస్తి కొనలేరు. పొదాలలో దారులు కనబడుతవి. వారం చివరలోజులలో కొంతవరకు మనశ్శాంతి ఏర్పడుతుంది. 4. 5 తేదీలు అనుకూలత రోజులు.

కర్కాటకం : (పునర్వసు. పుష్యమి. ఆశ్లేష)

వ్యవహార విషయాలలో విజయవంతంగా వుంటుంది. ఈ సందర్భంలో మీ ఆలోచనలు సర్రమంగా పరిస్తవి. గౌరవం సంపాదించుకోంటారు. విద్యార్థులు కుర్రవాళ్ళలో అటల పోటీలలో గెలుస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరిగేయావకాశం కనబడుతవి. వ్యక్తిలో ఈ వారం అడుకూలత తక్కువ. నష్టం వస్తుందన్నభయం వుండదు అయితే. మీరు ఆలోచించి సంతగా లాభాలూవు. ఈ వారం డబ్బుకు కొంత ఇబ్బంది వుంటుంది: 7. 8 తేదీలలో గౌరవ మర్యాదలు. పిండలు, విజయం.

సింహం : మఘ. పుబ్బ. ఉత్తర 4 పా

కుటుంబంలో ఈ వారం బాగా సంతోషకరంగా వుంటుంది. ఇల్లాలి ఆత్మీయ సందడి యుక్తంగా వుంటుంది అత్యయుల శుభకార్యాలను గురించి చురుకయిన ప్రయత్నాలు చేస్తారు. వ్యక్తి. వ్యాపారాలలో చాలా ప్రోత్సాహకరమయిన మార్పులు కనబడుతవి. ఉద్యోగం సంపాదించుకొనగలుగుతారు. మీరు ప్రయత్నించితే ఏవనలో. మీకు సహాయం చేయవలసినవారు మీరు శ్రమపడకుండా దొరుకుతారు. ఆరోగ్యం గురించి జాగ్రత్తగా వుండండి. 6. 7 తేదీలలో అనుకూలంగా ఆరోగ్యం: పెద్ద ఖర్చులు.

కన్య : ఉత్తర 2. 3. 4 పా. హస్త, చిత్త 1. 2. పా

కుటుంబంలో అనుకూలత తక్కువ. బంధువర్గంలో కొందరు. పరీక్షలు చేసి దీనుంచి మీకులు సాధించుకోవలసి. లాభం సంపాదించాలని ప్రయత్నిస్తారు. ఈ వారం వ్యాపారాలలో మెరుగు పడకపోవడం వుంటుంది. లాభం ఎక్కువగా కనబడక పోయినా. అట్టహాసం, హడావిడి తగ్గుతుంది. రాజకీయాలలో విజయవంతంగా వుంటుంది. ఈ రాశి విద్యార్థులు తమ ప్రయత్నాలలో బాగా తృప్తికలుగుతుంది సర్వతోముఖ సంవాదిస్తారు. కొత్త మిత్రులను సమకూర్చుకొంటారు. 4. 5. 6. తేదీలలో ధనాదాయం. సంతోష ప్రయాణాలు.

తుల : చిత్త 3. 4 పా. విశాఖ 1. 2. 3 పా.

సంతోషంలో మంచి పనులు జరిపి సంపాదించుకొంటారు. ఆస్తి. యంత్రాలు మొదలయినవి కొంటారు. శుభకార్యాల ప్రయత్నాలు బాగా తృప్తికరంగా నాగుతవి. ఈ సంబంధంలో మీరు విజయం పొందగల అవకాశాలున్నవి. వ్యవహార విషయాలలో మీరు ఎంత పెంచుకోగలుగుతారు. మీలో ధైర్యం బాగా వస్తుంది. బంధువులు మొదలయినవారికి సహాయంచేసే సందర్భాలలో తగాదాలు రావడం తేలికగా నున్నవి. విద్యా ప్రయత్నాలలో గౌరవం. విజయం పొందుతారు. 2 3 తేదీలలో సంతోష కార్యాలకై ఖర్చులు. ప్రోత్సాహవంతమయిన ప్రసంగాలు.

వృశ్చికం : విశాఖ 4 పా. అనూరాధ. జ్యేష్ఠ

మీరు దూరపు ఆలోచనలేకుండా, బడబడ వ్యాపారాలు అంటులేకుండా పైనపెట్టుకొని గందరగోళం పడేటట్టుగు. కొటబలం మీకు సహాయంచేస్తుంది. అవసరమయిన డబ్బు మొదలయినవి అందుబాటులోకివస్తవి. శుభకార్యాల ప్రయత్నాలలో. ఈ వారం అనుకూలత కనబడదు. పేచీలు తలమెత్తి కొంత అందోళన కలిగిస్తవి. ఉద్యోగంలో సుఖంగా వుంటుంది క్రమం లేకుండా ఉద్యోగం సంపాదిస్తారు సాటివారిలో మీ పలుకుబడి పెరుగుతుంది. నౌకర్లువంటి వారితో పేచీలు తలమెత్తివచ్చు. 7. 8 తేదీలలో అనారోగ్యం; దనాదాయం; విజయం

ధనుస్సు : మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పా.

ఈ వారం అజాగ్రత్తగా అలక్ష్యంగా వుండడానికి వీలులేదు. విరోధివర్గం పెరుగుతుంది. మిమ్ములను అగౌరవ పరచడానికి ప్రయత్నిస్తారు. ముఖ్యంకాని బాధ్యతలను పైనపెట్టుకోవద్దు. మరికొందరుతమకు లాభం లేకపోయినా, మిమ్ములను నష్టపరచాలని ఆలోచిస్తారు. అయితే మీరు నష్టపడరు. మీకు రావలసిన డబ్బు క్రమలేకుండా చేతికి వస్తుంది వ్యవహార రంగంలో ఈ వారం విజయప్రదంగా వుంటుంది. కుటుంబంలో సంతోష కార్యాలు జరుగుతవి. 7. 8 తేదీలలో ధనాదాయం, వ్యవహారానుకూలత.

మకరం : ఉత్తరాషాఢ 2. 3. 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1. 2 పా

ఈ వారం అనేక విధాల సంతోషదాయకంగా వుంటుంది. మీరు క్రమపడవలసిన పనులను. యితరులు బాధ్యత పైనపేసుకొని మీరు పనులు నెరవేర్చి పెడతారు. అనేక విధాల లాభం పొందుతారు. ఆస్తుల సంతోషంకోసం ధారాళంగా డబ్బు ఖర్చుపెడతారు. రాజకీయాలలో అనుకూలంగా వుంటుంది. అనవసరమయిన తగాదాలకు పోవద్దు. కుటుంబంలోని కొందరు పేచీలు చేసి. మీరు చికాకు కలిగిస్తారు. మీరు యంత్రాలు. సిగలు. లాస్తీకొంటారు. 2. 3 తేదీలలో వ్యవహారానుకూలత; సుఖభోజనం.

కుంభం : ధనిష్ఠ 3. 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1. 2. 3. పా.

ఉద్యోగంలో అభివృద్ధి పస్తుంది. అందరూ మిమ్ములను గౌరవిస్తారు. వ్యాపారాలలో, అకస్మాత్తుగా ఏర్పడిన చిక్కులను చాలావరకు సద్దుబాటు చేసుకొంటారు ఆస్తికి సంబంధించిన విభాగ వ్యవహారాలు తర్వాతమవుతవి అస్తి సంపాదించుకొంటారు సగలువంటి వస్తువులను యావం పూర్చే సూచనలున్నవి. డబ్బుసహాయం చేస్తామన్నవారు. చెప్పినమాటప్రకారం సహాయం చేయరు. కుటుంబంలో సంతోష కార్యాలు నిర్వహించవలసివస్తుంది. 6. 7 తేదీలలో అనారోగ్యం, వ్యక్తిలో వివాదాలు.

మీనం : (పూర్వాభాద్ర. 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి)

బాధకరమయినవారు ఏ పనులు తలపెట్టినా. కష్టపడకుండా.చాలా లమూలంగా నెరవేరుతవి. వ్యవహారాలు. మొదట్లో కొంత నిరాశ కలిగించినా, చివరకు చాలా సౌమ్యంగా నెరవేరుతవి. అందువల్ల మీకు లాభం కొంటుతారు. గౌరవం వస్తుంది. కొత్త పనుల్లోకు చేర్చుకొని వృత్తి వ్యాపారాలు మొదలు పెట్టకూడదు సంఘర్షణహారాలలో గౌరవం వస్తుంది. విద్యార్థులకు ఈ వారం అనుకూలంగా వుంటుంది. 7. 8 తేదీలలో ధనాదాయం, బంధువుల రాక. వ్యవహారానుకూలత.

పాయారి సుబ్బరాయిశాస్త్రి

147-11 డి. దాలాదీనగర్, మద్రాసు—14

సెక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు (సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P

నవకళ్ళపట్టు మ్యూజియంకాలనీ. విజయవాడ-2 (A.P)

మధ్యాదులకు ప్రత్యేక చికిత్స గలదు. రిపుటేషన్‌పలె అయన ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

క్రింద ఈ దిగువ సుదహరించిన పనికి సీల్డు టెండరు లంప్‌సం కాంట్రాక్టుమీద (కె.) రెప్యూటేషన్ వారుమంతి మరియు క్లాసు III కాని అంతకు పై క్లాసు కాని. రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్ద నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు (పి.హెచ్) విశాఖపట్నం—3 వారిచే తేదీ 4-1-74 సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున సూపరింటెండింగు ఇంజనీరు వారిచే కాని వారి పి ఏ చేత గాని తెరువబడును.

క్ర. సం.	పని పేరు	ధరావత్తు సొమ్ము చలానాలేక డ్రాఫ్టు తీసినాక్ డ్రాఫ్టు	టెండరు షెడ్యూల్సు అమ్మకము బందు గ్యారంటీ	షెడ్యూల్సు అరీదు	టెండరు షెడ్యూల్సు అమ్మకము చేసు లభించు తేదీ	టెండరు నమ్మకము కొనుదారు భాగస్తులుచేర వలసిన కడపటి తేదీ	టెండరు చేరువలసిన సమయము	పనిని పూర్తి చేయవలసిన కాలము
1)	అమలాపురం నీటి సరఫరా పథకము క్రింద 0 3 ఎమ్. జి. డి. కెపాసిటీ ప్రెషరు ఫిల్టరుకు సరిపడు మెకానికల్ ఎక్విప్‌మెంటును పంపుసెట్లలో సహా నష్టములు చేసి తిరిగిచుట్టుట, మరియు పంపుహౌసు, కెమికల్ స్టోరేజీ, క్లారిఫైయరు, పంపుహౌసు మొదలగునవి నిర్మించుట కమ్మా. (ప్లాంటులోగల పైపులు పక్కలు చేసి వాటిని బిగించుటకో సహా)	3 875/—	2 250/— అదిరాలా రూపాయలు	12—14 అక్షరాలా పన్నెండు రూపాయలు	1-12-73	31 12-73	4-1-74	నెలలు

టెండరు షెడ్యూలు, డాక్యుమెంటు ఈ దిగువ పంతకములారు ఆఫీసుపండి పై సుదహరించిన తేదీలలో పొందవచ్చును ఇందుకుగాను టెండరు షెడ్యూలు పైన తెలియపర్చబడిన షెడ్యూలు ఖరీదుతో ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా "పి డబ్ల్యు. III ఫండ్." లోకౌంటు క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి హెచ్). రాజమండ్రి వారి ఖాతకు చెల్లించి, సదరు చలానను. టెండరు షెడ్యూల్సు ప్లాన్ నక్షలుకిగాను పెట్టుకొను పరకాగుదులు ఆతనవని. ఈ దిగువ పంతకములారు ఆ ఫీసు పని 13-12-1973 తేదీకొలు చేసినటుల ఎంపవలెను. టెండరు షెడ్యూల్సు బోనుద్వారా పంపవలసినవారు రు. 5-50 లు(అను రూపాయల ఎనిమిది పైసలు స్టాంపులో తమ పేరుగల 25 సెం॥మి × 10 సెం॥మి సైజుగల కవరు కూడా) దరఖాస్తులో జతపరచవలెను. విరజమైన కొటేషన్లు తీసుకోబడవు. దాఖలు పరిశీలబడదు

నోటు:—

డి. ఓ. నెం॥ 1077 పి. డబ్ల్యు. డి. తేది 10-7-1967 ప్రకారము 9వ తరగతిగాని. అంతకు పైగాను సమోదు చేయబడిన కంట్రాక్టర్లు మరియు రిజిస్టరు డివ్యాటేదారులు కంపెనీలు మాత్రమే ఈ పనికి టెండరు పెట్టుటకు అర్హులు ఇంతకు పూర్వము జి. ఓ. నెం॥ 1077 పి. డబ్ల్యు. డి. తేది 10-7-67 ప్రకారము రిజిస్టరు చేయబడినవారు, తగు రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి. తగు సమయము లోపలనే సమోదు చేయించుకొనవలెను. రిజిస్ట్రేషను పత్రము రాని వారికి టెండరు షెడ్యూలుకిచ్చు అప్లికేషనుకు జత పరచవలెను. లేదా టెండరు షెడ్యూల్సు స్వీకరించు టెండరు షెడ్యూలు కొరకు జమచేసిన డబ్బు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

(సం) వి. వి. ఆర్. శంకర్,

సూపరింటెండింగు ఇంజనీరు,

పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు సర్కిల్. విశాఖపట్నం—3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు,

రహదార్లు మరియు భవనములు శాఖ, ఒంగోలు.

నవరించబడిన చిట్ టెండరు నోటీసు

నెం. 7/73—74. తేది 16-10-73 తేది 19-11-73

పాడిలి-నందవరము రోడ్డు ప్రత్యేక మరామతు చేయుటకు కి.మీ. 44.40 నుండి 50 00 వరకు ఇంతకు వేయబడుటకు తేదీ 20-11-73 నుండి 21-12-73 సాయంత్రము 3-00 గం॥ల వరకు పాడిగించబడినవి. అచేరోజు సాయంత్రము 3 గం॥ 10 నిముషములకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూలులు ఇచ్చు తేది 8-11-73 మరియు 8-11-73 నుండి 15-12-73 మరియు 17-12-73 కు పూర్వత మైనది.

ఎమ్. గోవిందస్వామి,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,

పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి). ఒంగోలు.

తుని మునిసిపాలిటీ

నోటిఫికేషను

ఫారం నెం. 5

1920 సం॥ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్ ప్లానింగు రూల్సు 41 & 43 క్రింద నోటిఫికేషనుకు ప్రకటన నోటీసు.

1 తుని మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డునందు ఈ క్రింది ఉదహరించిన నోటిఫికేషను ది 13-11-73 తేదీన ప్రచురింపబడినది.

అపెండిక్సు నోటిఫికేషను

తుని మునిసిపాలిటీ 4 వ ఫారం

1920 సం॥ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్ ప్లానింగు చట్టములోని 12 వ సెక్షను మరియు ఆంధ్రప్రదేశ్ టవున్ ప్లానింగు రూల్సు 41 అండ్ 43 క్రింద నోటిఫికేషను :—

1920 సం॥ ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్ ప్లానింగ్ చట్టములోని అధికారము పురస్కరించుకొని తుని మునిసిపల్ కౌన్సిలు వారు ది. 29—8—73 తేదీ తీర్మానం నెం. 193 ప్రకారం పై చట్టములోని 12 వ సెక్షను క్రింద ఈ క్రింది నోటిఫికేషను ప్రచురించబడినది.

తుని మునిసిపల్ కౌన్సిలువారు 1920 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) చట్టములోని 9(1)వ సెక్షను క్రింద తత్క్రింద సుదహరించిన షెడ్యూల్సులోని తుని టవున్ భూములను శ్రీ రాకా చింతలపాటి శ్రీరామమూర్తి రాజబహద్దరు ది లైఫ్ టవున్ ప్లానింగ్ స్కీము పేరుతో స్కీమును తయారు చేయుటకు స్కీము రూపొందించుటకు, పంపుటకున్ను నిర్ణయించియున్నారు.

—: షెడ్యూల్సు :—

ఉత్తరం—ఆర్. ఎస్. నెం. 201 మరియు 270 నెంబర్ల ఉత్తరపు బౌండరీ 270/4 వ లెటరు వాయువ్యమూలవరకూ పోయి దక్షిణమునకు తిరిగి 270/7 వ లెటరు నైఋతి మూలవరకువచ్చి తూర్పుగా తిరిగి ఆర్. యస్. నెం. 270. 268/17 లలో పోవు పద్మనాభరాజుగారి

"ప్రేమలు-పెళ్ళిళ్ళు"లో నాగేశ్వరరావు, జయలలిత, రామకృష్ణ

సంసారం - సాగరం

కాలరి పలవేసి చేపలను పట్టినట్టు... లందాలు ఇచ్చి పనులు సాధించుకోటం చేత యినవాళ్ళు అని పుచ్చుకోడానికి ఇష్టపడని వాళ్ళకు ఆనవ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంటాడు ఆ అవకాశం రాగానే చటుక్కున ఉచ్చునిగిస్తాడు. ఇంక తరువాత ఆ ప్రాణి గిలగిలా కొట్టుకుని చావాల్సిందే. అదే చేశాడు సత్యానికి లంచంఇచ్చి సుగర్ కోటా కొట్టేయాలని ప్రయత్నంచేస్తున్న మనిషి. కట్టే నిప్పులాంటి సత్యానికి తప్పులే ద్యాయి. భార్య రోగంతో మంచం పట్టింది. పైగా తీసుకోవ్వాలా...డబ్బు కావాలి... అరేళ్ళు వందబుంటే అనుకున్నాడు సత్యం.

"భలేవాడివి! అరేళు వందలు ఎక్కడ నరిపోతుందయ్యా? వెయ్యి రూపాయలకు తక్కువ కాదు. ఆ వెయ్యి నేను ఇస్తాను. మళ్ళీ బాధపడకు" అన్నాడు జేబులో వెయ్యిపెట్టి వెయ్యి రూపాయల కట్ట బయటకు తీస్తూ.

"అయామ్ సారీ! దయ చేసి మీరు వెళ్ళండి" అన్నాడు అటువంటి గడ్డు స్థితిలో కూడా సత్యం.

"సత్యం! చివరకు నీవు మిగిలేది అదే నయ్యా!" అంటూ చిరాగ్గా వెళ్ళాడు—అంత లోనే అదే ఫ్యాక్టరీలో పనిచేస్తున్న రామారావు సత్యం దగ్గరకు వచ్చి—"ఏం సత్యం! ఊరికి ఎలా వుంది?" అన్నాడు.

"రాత్రి మెయిల్‌కి వైజాగ్ తీసుకెళ్ళాలి. అర్జంట్‌గా ఒక వెయ్యి రూపాయలు కావాలి" అన్నాడు ఆలోచిగా... అంత డబ్బులోనం ఏం చెయ్యాలో తోచనట్టు సత్యం.

"అదుసరం, తప్పదు అని పన ప్రొవ్రయిడర్‌ను అడుగు" అన్నాడు రామారావు సత్యానికి సలహా ఇస్తూ. సత్యం మౌనంగా బస్ రూం వైపు నడిచాడు.

ప్రకాష్ అల్స్ ప్రొడక్షన్స్ వారి "సంసారం-సాగరం"లో ఒక సన్నివేశం.

ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రాజబాబు, అల్లురామలింగయ్య, శేషగిరిరావు, రమాప్రభ, జయంతి, శుభ, మాలతి, మంజుల, నిర్మల, బేబిరాణి సత్యనారాయణ మున్నగువారు ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు.

కెమెరా. ఎం. కన్నప్ప, సంగీతం: రమేష్‌నాయుడు, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం. దాసరి నారాయణరావు. నిర్మాత కె రాఘవ విడుదల. ఆంధ్ర: తారకరామా: నైజాం: శ్రీతారకరామా. సీడెడ్: నవభారత్.

చిత్రజ్యోతి

గంగ - మంగ

విజయా ప్రొడక్షన్స్‌వారు తమిళంలో కలర్‌లో నిర్మించిన కడుసీయమైన సాంఘిక చిత్రం "గంగ-మంగ" విడుదలయింది.

హిందీలో దూపాంది, విజయాన్ని సాధించిన "సీతా ఔర్ గీత" చిత్రంఆధారంతో ఈ "గంగ - మంగ" చిత్రం తయారైంది. విజయా ప్రొడక్షన్స్ పతాకం క్రింద శోభనమానంగా రూపొందిన ఈ గంగ-మంగలో, వాణిశ్రీ ద్విపాత్రాభినయం ప్రత్యేకాకర్షణ కాగలదు. గంగ జంటగా కృష్ణ, మంగ జంటగా శోభనబాబు నటించారు. న్యూ రాంతం, జి. వరలక్ష్మి, భానుమతి, పద్మనభం, పై. విజయ, చంద్రమోహన్, రేలంగి, ధూళిపాళ, మిక్కిలినేని, సీతారామ, బాలకృష్ణ మున్నగు నటీనటులతో పాటు పద్మనాభం, రమాప్రభ అతిథి నటులుగా నటించారు.

ఈ చిత్రంలో శ్రీ దాశరథి కలంనుంచి ఉరికిన అయిదు పసందైన పాటలు శ్రోతలను ఆనందడోలికలలో ఊగించు లూగగలవు.

సంగీత దర్శకుడు శ్రీ రమేష్‌నాయుడు ఆ అయిదుపాటలకు సంగీతదాటిలు పొదగగా ఘంటసాల, సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం గానం చేశారు.

తాపీచాణక్య, వి. రామచంద్రరావు, గారల దర్శకత్వంలో ముస్తాబై న ఈచిత్రానికి డి. వి. సుబ్బరాజు సంభాషణలు లిఖించారు. కెమెరా: సుందరబాబు.

కిలాడీ దొంగలు

వాణిశ్రీ, సావిత్రి, జయశంకర్, అశోకన్, ఆనందన్, నాగేష్ మున్నగు నటీనటులతో శ్రీ శ్రీనివాసా కంబైన్స్ నిర్మించిన "కిలాడీ దొంగలు" చిత్రాన్ని ఆంధ్రలో దాసా ఎక్స్‌ప్రెస్. నైజాంలో సముద్రా మూవీస్. సీడెడ్‌లో శ్రీనివాసా పిలింస్ విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి అని నెట్టి హుటలు. పాటలు వ్రాయగా చక్రవర్తి సంగీతం సమకూర్చారు.

సుద్రాదులో "దేవుడు చేసిన మనుషులు" శత దినోత్సవం సందర్భంగా తారకరామా అభినేత శ్రీ ఎం. సీతారామారావుకు పుష్పహారాలంకృతుని చేస్తున్న కృష్ణ

'దేవుడు చేసిన మనుషులు' నూరు రోజుల పండుగ

ఆంధ్ర ప్రేక్షకులను అమితంగా ఆకర్షించి, ఛత్రపై ఎదురే సెంట్రాలలో శత దినోత్సవం జరుపుకున్న కృష్ణ సమర్పించిన పద్మాలయా మూవీస్ వారి "దేవుడు చేసిన మనుషులు" శత దినోత్సవ సభ సుద్రాదు న్యూ ఉడ్‌లాండ్స్ హోటల్ లాన్స్‌లో మొన్న 18వ తారీఖున వైభవంగా జరిగింది.

సభాధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు, బహుమతి ప్రదాత శ్రీ శోభన్‌బాబు, తదితర నటీ నటులకు, సాంకేతిక నిపుణులకు "కళా వాచస్పతి" శ్రీ జగ్గయ్య చేతిమీదుగా అభ్యర్థించారు. శ్రీ పంచపుల ప్రార్థన సంగీతంతో సభ కార్యక్రమం ఆరంభం అయింది.

సభాధ్యక్షులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ పింగాళి వెంకయ్య గారి పాటలు లేవు. ఈ పాటలు అంత తొందరగా పోడు. అని చెప్తూ తెలిపారు. ప్రేక్షకుల హృదయాలకు శ్రీ నాగేశ్వరరావు.

బహుమతి ప్రదాత శ్రీ శోభన్‌బాబు తమకు లభించాయన్నదిగ్గిన కృష్ణకు కృతజ్ఞత తెలియజేస్తుంటూ-

"నేను, కృష్ణ దాదాపు మిత్రులం. నేను చిన్న చిన్న వేషాలు వేస్తుండేవాడు. కృష్ణ రాజమండ్రి వస్తుండేవారు. ఆ రోజులలో వుండే యెలుగువారు మద్రాసు వచ్చి "నీవు హీరో అయితే" అని ఎగతాళి చేసేవారు. మొత్తం మీద అదృష్ట కృష్ణుడిని ఇప్పటికీ హీరోగా అవ్యాడు. కృష్ణ త్వరలోనే దర్శకత్వం నెరపబోతున్నారని తెలిసింది. ఆయన సమ హృదయపూర్వకంగా అభినందిస్తూ. అయిన దర్శకత్వంలో నటించే అవకాశం నాకు వస్తుందని అనుకుంటున్నాను" అన్నారు.

ఆ తరువాత చిత్ర విజయానికి కారకులైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శ్రీ శోభన్‌బాబు షీల్డులు అందజేశారు.

శ్రీయుతులు ఎస్. పి. రంగారావు, కాంతారావు, సత్యనారాయణ, శ్రీమతి జమున రమణారావు-రచయిత మహారథి తమ ప్రసంగంలో కృష్ణ నాహసాన్ని, చిత్రం గొప్పతనాన్ని శ్లాఘించారు.

డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్ల తరపునకూడా అభినేతలు చిత్రదేవతను అన్నారు. కృష్ణ మంచి తనాన్ని అభినందించారు.

శ్రీ కృష్ణ వందన సమర్పణచేస్తూ "శ్రీ ఎస్. టి. రామారావు ఇది తన సొంత చిత్రమే అన్నట్టుగా నిర్మాణశాలలో ఎంతో సహకరించారు. అయితే తీసినకు నటులే వారి అభినయాలు లభించకపోవడం నా దురదృష్టం" అంటూ తనతో సహకరించిన వారికి, అహూతులకు కృతజ్ఞత తెలపడంతో సభా కార్యక్రమం ముగిసింది.

"అందరూ దొంగలే"లో ఎస్.వి. రంగారావు, నాగభూషణం

ఎస్. వి. రంగారావు చలనచిత్ర జీవిత రజతోత్సవం

శ్రీ ఎస్. వి. రంగారావు చలనచిత్ర జీవిత రజతోత్సవం జరపడానికి శ్రీ ఎ. వి. మెయ్యప్పన్ అధ్యక్షతన రజతోత్సవం సంఘం ఏర్పడింది. తదాధ్యక్షుడు శ్రీగుమ్మడి వెంకటేశ్వరరావు. కోశాధికారి శ్రీ చెరుకూరి ప్రకాశరావు. కార్యదర్శులు శ్రీ హనగాపు రాజన్, శ్రీ పి.జి. ఆనందన్.

1973 డిసెంబరు 22న వైభవంగా శ్రీ రంగారావు చలన చిత్ర జీవిత రజతోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ఒక సావనీర్ ప్రచురించే ప్రయత్నం కూడా జరుగుతున్నది.

విశ్వపుల అవుతూ ప్రదర్శనలు అయిదారు వారాలలో బంపర్ కలెక్షన్స్‌కోసం చిత్రాలను చూపుతూ వున్న ఈ రోజున "దేవుడు చేసిన మనుషులు" 27 కేంద్రాలలో నూరు రోజులు ప్రదర్శించబడడం ఆ చిత్రం విశిష్టతను తెలుపుతుంది. ఈ చిత్రంలో కృష్ణ చాలా అందంగా కనుపించడమేగాక కొన్ని సన్నివేశాలలో పోటీపడి నటించారు. ముఖ్యంగా చిత్ర దర్శకుడు శ్రీ వి. రామచంద్రరావు "రోజులు మారాయి" చిత్రంలో పరిచయం అయారు. అప్పుడు అయన అని నెంట్ డైరెక్టర్. దీనిని ఎటేంచిన చిత్రాన్ని డైరెక్టు చెయ్యాలనే అభిలాష వుంది అని వారు. ఒకానొక సందర్భంలో "నీకు ఎదో కాన్సర్‌వ్యాధి అని రక్తం కక్కుతున్నాడినే వారలమీద వ్యాఖ్యానం చేస్తూ "నాకు అటువంటి ఏమి

యాదోంకి బారాత్

ఒక్క వారంలో బొంబాయిలో 8,46,297 రూపాయలు రికార్డ్ కలెక్షన్ వసూలు చేసి బొంబాయి హిందీ సినిమా చరిత్రలో సంచలనం కలిగించిన నసీర్ హుస్సేన్ చిత్రమిది.

చిన్నవాడే హంతకుని దుర్మార్గ ఫలితంగా ఎడమైపోయిన తమ్ముళ్ళను కలుసుకొని, పగ తీర్చుకోడానికి జీవితాన్ని అంకితం చేసిన యువకుడుగా ధర్మేంద్ర, విజయ్ అరోరా, జీనత్ అమన్, కొత్త నటి అనామిక, కొత్త నటుడు తరీక్, సంతాన, అహ మున్నగు వారు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు, నిర్మాత నసీర్ హుస్సేన్. ఆర్. డి. బర్మన్ సంగీత సారథి.

రాధకృష్ణా ఫిలింస్‌ద్వారా డిసెంబర్ 7న ఆంధ్రలో విడుదల.

అజ్ కి తాజా ఖబర్

ఒక అబద్ధం మరొక అబద్ధానికి దారి తీసి ఇంకా కొన్ని అబద్ధాలను దాటితిస్తుంది. భార్య గీత-భర్త సుబేదార్ అపీసు నుంచి వెంటనే రమ్మనింది. వస్తూ ఒక బోట కొన్నిచాల్ చూసి రంగులవాట్సులో తిరుగుతూ నిన్ననాటి తన ఆట పాటలను గుర్తుకు తెచ్చుకుంటూ కాలం మించిపోయి తెల్లవారగట్ల వచ్చాడు. కాపు వాత్రైంది అన్నాడు భార్య అతిగిలే.

నిజంచెప్పుకోలేక పుట్టింటికి పోతానంది. భర్త మీద భార్యకు నమ్మకంలేక అనుమానిస్తే అది ఎంత ఆసక్తికరంగా పరిణమించి చివరకు విషాదమౌతుంది కిరణ్ ప్రొడక్షన్స్‌వారి "ఆజ్ కి తాజా ఖబర్"

రాజసులోచనా, కిరణ్‌కుమార్, అప్పారావు, ఐ. ఎస్. జోహార్, అన్నపూర్ణమ్మ, పుంజు బన్నాల్, పద్మకన్నా, హెచ్. సరేంద్ర నాథ్ జయప్రకాశ్ టి. మహమూద్‌లు నటించిన కిరణ్ ప్రొడక్షన్స్ వారి ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం దర్శకుడు, నిర్మాత రాజేంద్రబాబియా. సంగీతం శంకర్-జైకిషన్.

అంధ్రలో వైజయంతి పిక్చర్స్ విడుదల చేస్తున్న చిత్రమిది.

రెడ్‌సన్

ఇంగ్లీషులో ఈ వర్ష కాలంలోవస్తున్న "కాదాడ్" చిత్రాలకన్నిటికీ తలమానికమైన ఈ "కాదాడ్" చిత్రంకాని ఈ చిత్రం నేటినటులతో నిర్మించిన అరీ సైన్ చిత్రం.

చార్లెస్ బ్రోన్‌సన్, ఎలాన్ డిలాన్‌లు చక్కగా నటించారు. వీరిద్దరికంటె జవాన్ చిత్రపరిశ్రమలో మంచి పేరున్న నటులు మరరు. సరికొత్తదనాతిలున తొడిపోయే ప్లాట్ నడక చాలా బాగుంది. ఉత్కంఠత ఎంటర్‌టైన్‌కిస్తినాగా దాగుంది పున్నంతలో మంచి నటన ప్రదర్శించింది.

ఇంగ్లీషు చిత్ర కథ ప్రాంతి చక్రపరం కన్నా, చెయిరే పిసడంతన్నా ప్రతి ఒక్కరూ చూసేసే ఆ చిత్రం కన్నుల పండుగచేస్తుంది. దాదా పీస్ హిల్ దర్శకుడు పెకిన్‌పాయంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నవంబర్ 21వ తేదీన కనకదుర్గ (ఎ సి)లో పత్రికలవారికి ప్రివ్యూ ప్రదర్శించారు. వెంకట రమణా వారు, వంశీరాజులు

—కె.

"జ్యోతి-లక్ష్మి"లో ప్రధానరరెడ్డి

విజయవాడలో నేటి సినిమాలు

విజయా	:	మరపురానిమనిషి
అలంకార్	:	పసి హృదయాలు
జ్యోతి	:	బాబీ
వెస్ట	:	రచ్చ దాగే
అప్పర	:	డార్లింగ్ దాలు
వెంకటేశ్వర	:	గంగ-మంగ
రాజమహల్	:	గంగ-మంగ
లీలామహల్	:	ఇదాలోకం
నవరంగ్	:	జీల్ కె ఆస్‌పాల్
విజయా	:	హాయవారి పల్లెగాలు
న్యూ హిందీ	:	దేవుడు చేసిన మనుషులు
లక్ష్మి	:	వాచే-వీరు
దుర్గాకళామందిరం	:	గంగ-మంగ
రామా	:	మేమూ మనుషులమే
మారుతి	:	నిండుకుటుంబం
రాజకుమారి	:	అందాల రాముడు
సరస్వతి	:	పరోపకారి
శ్రీనివాస	:	పసివాని పగ
దుర్గామహల్	:	కాండ్రపట్టిన చేరం
కనకదుర్గ	:	Red Sun

విజయవాడలో నాటికలపోటీలు

ఆంధ్ర సిమెంట్ కంపెనీ వ్యవస్థాపకుల దినోత్సవం సందర్భంలో డిసెంబర్ 9, 10, 11 తేదీలలో విజయవాడ ఆంధ్ర సిమెంటు కంపెనీ ఆవరణలో నాటికల పోటీలు జరుగుతాయి. ఈ పోటీలు విజయవాడకే పరిమితం.

వివరాలకు: శ్రీ వి. ఎల్. జగన్నాథరావు, ఆంధ్ర సిమెంటు కంపెనీ, విజయవాడ.

"కచ్చేదాగా"లో వినోద్‌ఖన్నా, నీరాపరాయ్

చంద్రకళ గుమ్మడి, పద్మ, రామారావు

కన్నవారి కలలు

కలెక్టర్ జానకి దర్శక నిర్మాత శ్రీ ఎస్. ఎస్. దాసన్ అందిస్తున్న నూతన చిత్రం: "కన్నవారి కలలు"

శ్రీ ఉద్యోగం చేస్తూ ఒంటరిగా ఈ సంఘంలో నిలబడగలదా? అనే సమస్య తీసుకొని "కలెక్టర్ జానకి" నిర్మించిన శ్రీ దాసన్ ఇప్పుడు నిర్మిస్తున్న "కన్నవారి కలలు" చిత్రంకూడా శ్రీ సమస్యాత్మక చిత్రమే.

కథకు దూరమైన శ్రీ ఒంటరిగా బిల్ బడి తనకొడుకును ఎలా ప్రయోజకుణ్ణి చేస్తుంది? పిల్లల గురించి తల్లిదండ్రుల కలలు ఎలాపుంటాయి అని ఎంతవరకు పరిపాయి అనే ముఖ్యాంశంతో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ, లత, రామకృష్ణ ముఖ్యపాత్రలు ధరించారు.

ప్రఖ్యాత హిందీ ఛాయా దర్శకుడు కె. హెచ్. కపాడియా "కన్నవారి కలలు" చిత్రానికి ఛాయా దర్శకత్వం వహించారు.

కాశ్మీర్‌లోని సుందర ప్రదేశాలలో బెల్ డోర్ వర్ణాలతో చిత్రీకరించిన ఈ చిత్రం తెలుగు వారికి కన్నులపండుగ అనే చెప్పాలి

రాజశ్రీ మాటలు, కుమార్ సంగీతంతో తయారవుతున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్నది

లక్ష్మి చిత్ర తొలి చిత్రం

"లక్ష్మి చిత్ర" అనే కొత్త సంస్థ నిర్మిస్తున్న తొలి సాంఘిక చిత్రం షూటింగ్ వాహిని స్టూడియోస్‌లో నవంబర్ 8వ తేదీన ప్రారంభమైంది.

కౌముది పిక్చర్స్ అభినేత శ్రీ ఎమ్.ఎస్. రెడ్డి కె మెరా స్విచ్ ఆన్‌చెయ్యగా, శ్రీ రంజిత్‌కుమార్ (రంజిత్‌మూవీస్) క్లాప్ కొట్టగా, ముహూర్తపు షాటు శుభ మీద తీశారు.

నవరకి వహీదా (శుభ), ఇంటి పెట్టు మీద వారం రోజులపాటు షూటింగ్ జరిగింది. రెండు పాటలు శుభ, చంద్రమోహన్‌ల మీద ఈ నెట్లో చిత్రీకరించారు.

కృష్ణ, వాణిశ్రీ నాయకా-నాయికల భూమికలను పోషిస్తున్న ఈ చిత్రంలో సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ, జగ్గారావు, కోళ్ళ సత్యం సహపాత్రధారులు.

సంభాషణలు: గొల్లపూడి. సంగీతం: చక్రవర్తి. ఫొటోగ్రఫీ: శ్రీకాంత్ నిర్వహిస్తున్నారు.

కథ, స్క్రీన్‌ప్లే—దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. నిర్మాతలు: పి. రామకృష్ణ, ఆర్. ఏకాంబరం.

ఆంధ్రలో ఈ చిత్రం విజయా పిక్చర్స్ ద్వారా విడుదల అవుతుంది.

లియో జెమిని కంబైన్స్ వారి

యానాటి భార్యలు-భర్తలు

చిత్రములో నటించుటకు ఉత్సాహవంతులైన

నూతన నటీ, నటులు కావలెను

కథ, దర్శకత్వం: త్రిపుర ప్రసాద్ ముళ్ళపూడి, మాటలు, పాటలు: సుంకర. కెమెరా: యజ్ఞనారాయణ. సంగీతం: పెండ్యాల. కళ: V. సూరన్న, B.A., కూర్పు: యు. సాయిప్రసాద్. ప్రొడక్షన్ చీఫ్: జె. సుందరశేఖరరావు. నిర్వహణ: జి. రాజుదాసు.

LAST DATE FOR RECEIVING APPLICATIONS ON PRESCRIBED FORM: December 31 St 1973

Write Immediately for Prospectus and Prescribed Application Form Alongwith Rs. 5/- by Money Order only. Make Sure that you Write Your Name and Address in Block letters on the Money order Coupon Address M.O to:—

PRODUCER

LEO GEMINI COMBINES, Alasanipeddana St
Asokanagar ELURU-2, W.G. Dt, A.P. Phone: 554

నేషనల్ డిఫెన్స్ అకాడమీ 53 వ కోర్సు—జనవరి, 1975 లో ప్రవేశమునకు కంబైన్డ్ ఆర్మీ, నేవీ అండ్ ఎయిర్‌ఫోర్సు ఎగ్జామినేషన్

భారత దేశములో ఎర్పరచేసిన కేంద్రములలో 14-5-1974 నుంచి ఎంట్రెన్స్ పరీక్ష యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చే నిర్వహించబడుతుంది.

అవివాహితులైన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ పరీక్షకు ప్రవేశము పొందుటకు అర్హులు.

వయోపరిమితి: 2-7-1956 నాటికి ముందుగాను మరియు 1-1-1959 తేదీనగాని అభ్యర్థులు జన్మించి వుండరాదు. ఈ వయోపరిమితి ఎటువంటి పరిస్థితిలోను సవరించబడదు.

కనీస విద్యార్హతలు: హయ్యర్ సెకండరీ ఎగ్జామినేషన్ లేదా దానికి సమానమైనది. (అలాంటి పరీక్షకు హాజరు అయిన, లేదా హాజరు కాగోరు అభ్యర్థుల విద్యార్హతలు తాత్కాలికంగా ఆమోదించబడును అయితే 16-12-1974 నాటికి ఆ పరీక్ష వ్రాసినట్లు రాతలా చూపించే పరిస్థితి ఆమోదించబడును.)

దరఖాస్తు పారాలు: దరఖాస్తులు మరియు ఫార్మ్ వివరణలు సమీపమునగల రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ ఏరియా (వన్ ఏరియా లేదా క్వార్టర్సు) మరియు ఎన్ సి సి డైరక్టరేట్స్ మరియు ఎయిర్ అండ్ నావెల్ ఎన్రోల్‌మెంట్స్ నుండి ఉచితముగా పొందవచ్చును. ఇవి సెక్రటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధౌల్‌పూర్ హౌస్, న్యూఢిల్లీ-110011 నుండి కూడా పొందవచ్చును. అందుబాటుగాను రు. 1/- మనీఆర్డరు ద్వారాగాని లేదా కౌంటర్‌లో నగదుగా గాని చెల్లించాలి. (పోస్టల్ ఆర్డర్లు/చెక్కులు, కరెన్సీ నోట్లు అంగీకరించబడవు.) మనీఆర్డరు కూపనుపై వివరంగా నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఎగ్జామినేషన్, మే 1974 అని వ్రాయాలి. మరియు పేరు, ఫార్మ్ పోస్టలు చిరునామా పెద్దక్షరాలలో వ్రాయాలి.

భారతదేశంలో నివసించు అభ్యర్థులకు 17-12-1973, మరియు విదేశాలలోను, మరియు అంగమాన్ నికోబార్, లక్షద్వీప్, మినికాయ్ మరియు అమినాదీవి ఐలాండ్‌లలో నివసించు అభ్యర్థులకు 31-12-1973 యు పి ఎస్ సి చే దరఖాస్తులు వీరుకొనుటకు ఆఖరు తేదీలు అయివున్నవి.

వర్సనాలిటీ టెస్ట్: వ్రాత పరీక్షలో క్వాలిఫై అయిన అభ్యర్థులు, ఇంటెలిజెన్స్ మరియు వర్సనాలిటీ టెస్టులకుగాను సర్వీసు సెలక్షన్‌బోర్డు ముందు హాజరుకావాలి.

ఆర్థిక సహాయము: నేషనల్ డిఫెన్స్ అకాడమీనందు శిక్షణ ఉచితము. మరియు అన్ని విధముల నుండి నెలకు రు. 250/- లకు మించని రాబడి కలిగిన తల్లిదండ్రులు/గార్డియన్‌లు కలిగిన అభ్యర్థులకు ఆర్థిక సహాయము కూడా ప్రభుత్వమే గ్రాంటు చేయబడుతుంది.

davp 73/389

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదార్లు మరియు భవనముల శాఖ,
సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.
టెలిఫోను నంబరు: 1085.

సవరణ నోటీసు నంబరు: 11422/DI/72
తేదీ 18-11-73

చిట్ టెండరు నోటీసు నంబరు: 8/73-74
తేదీ 9-10-73 నకుగాను సవరణ.

పై పదిహరించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనికి టెండర్లు తీసుకోగలవు. తేదీ 29-11-73 నుండి 21-12-73 తేదీకి పొడిగించబడినది.

1. మైపాడులో ప్రయాణీకుల విశ్రాంతి భవనము నిర్మించుట.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేదీ 18-12-73 సాయంత్రము 5-00 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసుకొనబడును. పదవ టెండరు షెడ్యూలులు తేదీ 21-12-73 నుండి 24-12-73 వరకు ఆఫీసు పని దినాల పరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నుండి గ్రాంధవచ్చును.

మరా:— ఇతర విధంధనలలో ఏలాంటి మార్పులు లేవు.

సయ్యద్ బాబ్‌షా మొహిద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు.
ప్రజాపనులు, రహదార్లు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

పి. డబ్ల్యు. డి. రహదారులు - భవనముల శాఖ, కాకినాడ డివిజను

రేవుల వేలం పాట నోటీసు

1974-75 సంవత్సరము

కాకినాడ రహదార్లు-భవనముల శాఖ భాగములో చేరియున్న ఈ దిగువ చెప్పబడిన రేవులను తి 1-4-1974 నుండి తి. 31-3-1975 సంవత్సరము అంతమగు ఒక సంవత్సరమునకు నమోదుకునే హక్కు అయా స్థలములకెదురుగ గుర్తింపబడిన అయా తేదీలలో ఉదయం 10-30 గంటలకు అయా స్థలములలో దానికి సంబంధించిన రహదార్లు-భవనముల శాఖ, అసిస్టెంటు ఇంజనీరు వారిచే కొలు వేలం వేయబడును. పైవరు కొలు పాట తాలూకా అన్ని షరతులు ఆఫీసు పనిచేయు అన్ని వేళలయందు కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు-భవనముల శాఖ) వారి కార్యాలయము నుండి పొందవచ్చును. పాట కాలమందు దాఖలపరిచ దరావత్తు సొమ్ము మోతుబరి సర్టిఫికేటు ఎంత సొమ్మున కీయవలసినది మరియును ప్రభుత్వము వారి ప్రారంభపు పాట సొమ్మును ఈ దిగువ షెడ్యూలులో ఆయా రేవుల ఎదురుగా గుర్తింపబడినది.

పాటదార్లు పాట కాలమందు మోతుబరి సర్టిఫికేట్లు మరియు అదాయపు పన్ను చెల్లింపు సర్టిఫికేట్లు దాఖలు చేసికొనుచు దరావత్తు సొమ్ము చెల్లింపునకు జిల్లాలోని హుజూరు ట్రెజరీలో గాని, సబ్ ట్రెజరీలోగాని, రెవిన్యూ డివిజన్లకు జమకట్టి చలానా పద్ధతిగా దాఖలు పరచవలెను.

వ. నెం.	రేవు పేరు	మోతుబరి సర్టిఫికెట్లు	వేలముపేయు తేదీ	దరావత్తు సొమ్ము	ప్రభుత్వమువారి ప్రారంభపుపాట	వేలముపేయు స్థలము	వేలముపేయు అధికారి
1.	లోకనకుర్రు	రు. 75,000	4-1-1974	రు. 8,000/-	32,000/-	రహదార్లు-భవనములశాఖ అసిస్టెంటు ఇంజనీరువారి కార్యాలయం, అమలాపురం	రహదార్లు-భవనముల శాఖ,అసిస్టెంటు ఇంజనీరు, అమలాపురం
2.	పశుపల్లంక	రు. 60,000/-	4-1-1974	రు. 7,500/-	30,000/-	—Do—	—Do—
3.	కపిలేశ్వరపురం	రు. 20,000/-	5-1-1974	రు. 1,250/-	5,000/-	రహదార్లు-భవనములశాఖ అసిస్టెంటు ఇంజనీరువారి కార్యాలయము, రామచంద్రపురము	రహదార్లు-భవనముల శాఖ,అసిస్టెంటు ఇంజనీరు, రామచంద్రపురము
4.	ఎదుర్లంక	రు. 80,000/-	4-1-1974	రు. 10,000/-	40,000/-	రహదార్లు-భవనములశాఖ అసిస్టెంటు ఇంజనీరువారి కార్యాలయము, కాకినాడ	రహదార్లు-భవనముల శాఖ,అసిస్టెంటు ఇంజనీరు, కాకినాడ

(టి. రాజారావు)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదార్లు-భవనముల శాఖ, కాకినాడ.











Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao